SAMAYAM

epaper.samayamdaily.net APTEL/2006/18267

# సమయం

మన గొంతుకే.. మన పత్రిక తెలుగు దినపత్రిక

epaper.samayamdaily.net APTEL/2006/18267
సమయం
మన గొంతుకే.. మన పత్రిక తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలుగు పత్రికా రంగంలో మరో సంచలనం. వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న సమయం న్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రికకు విలేకరులు కావలెను.

ఆసక్తి అనుభవం కలిగిన వారు సంప్రదించగలరు.

జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారీగా ఆర్సీ ఇంచార్జీలు, మండలాల వారీగా విలేకరులు కావలెను. సీనియర్లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం ఉంటుంది.

ఫోన్ నెం : 99483 13985/ 89789 60131

సంపుటి : 18 సంచిక : 232 ఎడిటర్ : విక్రం కుమార్ గురువారం 01 మే 2025 ప్రచురణ : హైదరాబాద్ పేజీలు: 8 వెల: రూ.5

## ఆకాంక్షలు తీరేలా.. అమరావతి

- అన్ని వర్గాలూ గర్వంగా చెప్పకొనేలా రాజధానిని నిర్మిస్తాం
- పనుల పునఃప్రారంభ వేడుకకు కూటమి శ్రేణులు కదిలిరావాలి
- ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపు
- మోదీ పర్యటనపై మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, కార్యకర్తలతో టెలికాన్ఫరెన్స్

2లో





## పదేళ్లూ అధికారంలో మేమే ఉంటాం

- మీ చరిత్ర ఫామ్‌హౌస్‌లోనే ముగుస్తుంది
- తెలంగాణ ఇచ్చినందుకు కాంగ్రెస్ విలన్ అయ్యిందా?
- కాలు కదపకుండానే జీతభత్యాలు పొందుతున్నారు..
- కేసీఆర్‌పై సీఎం రేవంత్‌రెడ్డి ధ్వజం
- మహాత్మా బసవేశ్వర స్ఫూర్తితో అన్ని వర్గాల కోసం పనిచేస్తున్నామని వెల్లడి

2లో



## వాహన టారిఫ్‌లకు ట్రంప్ ఊరట..

* యూఎస్‌లో అసెంబ్లింగ్ చేస్తే రెండేళ్ల పాటు రిబేట్

**ఏప్రిల్ 30, వాషింగ్టన్ :** వాహనాలు, వాహన విడిభాగాలపై 25 శాతం టారిఫ్ ప్రభావం నుంచి స్వల్ప ఊరటను ఇస్తూ అధికారిక ఆదేశాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంతకాలు చేశారు. టారిఫ్‌ల వల్ల వాహన ధరలు పెరగడం, విక్రయాలు

తరువాయి 2లో



## పదిలో రికార్డుస్థాయి ఉత్తీర్ణత

## 92.78 % పాస్

- కరోనా రెండేళ్లు మినహాయిస్తే రాష్ట్రంలో ఇదే అత్యధికం
- బాలికలదే పైచేయి
- మహబూబాబాద్ జిల్లాకు ప్రథమ స్థానం.. అట్టడుగున వికారాబాద్
- ఫలితాలు విడుదల చేసిన సీఎం
- జూన్ 3 నుంచి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు

**ఏప్రిల్ 30, సమయం న్యూస్, హైదరాబాద్:** పదో తరగతి పరీక్షల్లో ఈసారి రికార్డు స్థాయిలో 92.78 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. కరోనా రెండేళ్ల కాలాన్ని మినహాయిస్తే ఇప్పటివరకు రాష్ట్రంలో ఇదే అత్యధిక ఉత్తీర్ణత శాతం. మొత్తం 4,96,374 మంది రెగ్యులర్

తరువాయి 2లో





## విశాఖకు మరో నగ

- యూనిటీ మాల్‌కు 2న ప్రధాని మోదీ శంకుస్థాపన
- మధురవాడలో రూ.172 కోట్లతో నిర్మాణం

**ఏప్రిల్ 30, సమయం న్యూస్, అమరావతి:** మరో కీలక నిర్మాణానికి విశాఖ వేదిక కానుంది. దేశవ్యాప్తంగా చేనేత, హస్తకళలను ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం మంజూరుచేసిన యూనిటీ మాల్‌ను విశాఖలోని మధురవాడలో నిర్మించనున్నారు. రూ.172 కోట్లతో జీ+4 అంతస్తులతో దీన్ని నిర్మిస్తారు. తొలి విడతగా కేంద్రం రూ.86 కోట్లు మంజూరు చేసింది. ఇప్పటికే టెండర్ల ప్రక్రియ పూర్తయింది. రాజధాని అమరావతి పునర్నిర్మాణ

తరువాయి 2లో

## కులగణనకు సై

- జనాభా లెక్కలతో పాటే వివరాల సేకరణ
- రాజకీయ వ్యవహారాల క్యాబినెట్ కమిటీ నిర్ణయం
- స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఇదే తొలిసారి
- విపక్షపాలిత రాష్ట్రాల ప్రక్రియపై కేంద్రం పెదవి విరుపు
- మా ఒత్తిడి పనిచేసింది: ప్రతిపక్షం
- నిర్దిష్ట గడువుతో పూర్తిచేయాలని సూచన

2లో



## భక్తుల ప్రాణాలు తీసిన..

## పాపం ఎవరిది?

- చందనోత్సవం ఉందని తెలిసినా సెలవుపై అమెరికా వెళ్లిన ఈవో త్రినాథ్
- అవగాహనలేని ఆర్‌జేసీకి ఇన్‌ఛార్జి ఈవో బాధ్యతలు
- ముఖ్య ఉత్సవ అధికారిగా తొలుత భ్రమరాంబ నియామకం
- ఆమె బాధ్యతలు చేపట్టి.. తర్వాత వైదొలిగిన వైనం
- క్రియాశీలకంగా ఉండని మూర్తికి బాధ్యత

**ఏప్రిల్ 30, సమయం న్యూస్, అమరావతి:** తిరుమల బ్రహ్మోత్సవాలు, శ్రీవారి వైకుంఠ ఏకాదశి రోజు దర్శనాలకు ఎంత ప్రాధాన్యం ఉంటుందో.. ఆ తర్వాత అంతగా భక్తుల తాకిడి ఉండేదే సింహాచలం చందనోత్సవం. ఏటా ఒక్కరోజు మాత్రమే లభించే అప్పన్న నిజరూప దర్శనం కోసం

తరువాయి 2లో



## ఇంట్లోకి దూసుకెళ్లిన కారు..

## ఐదుగురు మెడికోల మృతి



- నిశ్చితార్థ వేడుకకు వెళ్లొస్తూ.. అనంత లోకాలకు
- ఇంట్లోని వ్యక్తి కూడా దుర్మరణం
- నెల్లూరు జిల్లాలో ఘటన

**ఏప్రిల్ 30, సమయం న్యూస్, నెల్లూరు:** నిశ్చితార్థ వేడుకకు హాజరై.. ఆనందంగా గడిపిన ఆ వైద్య విద్యార్థుల తిరుగు ప్రయాణం తీవ్ర విషాదంగా మారింది. వారు ప్రయాణిస్తున్న కారు అదుపుతప్పి.. రోడ్డుపై పల్టీలు కొడుతూ.. పక్కనే ఉన్న ఓ ఇంటి లోకి దూసుకెళ్లింది.

తరువాయి 2లో

# పదేళ్లూ అధికారంలో మేమే ఉంటాం..

**ఏప్రిల్ 30, సమయం న్యూస్ హైదరాబాద్:** 'తెలంగాణ ఇచ్చినందుకు కాంగ్రెస్ విలన్ అయ్యిందా? మరో పదేళ్లు దోచుకోవడం ఆగిపోయిందన్న అక్కసుతో తెలంగాణ ఆగమైందని అంటారా?' అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భారాస అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌ను ఉద్దేశించి ప్రశ్నించారు. పదేళ్లు రాష్ట్రాన్ని దోచుకున్న కేసీఆర్‌కు కాంగ్రెస్‌ను విమర్శించే హక్కులేదన్నారు. రవీంద్రభారతిలో బుధవారం రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన మహాత్మా బసవేశ్వర 892వ జయంతి వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. తొలుత పదోతరగతి ఫలితాలను విడుదల చేసి.. ప్రసంగించారు. హనుమకొండ సమీపంలోని ఎల్కతుర్తిలో ఇటీవల నిర్వహించిన భారాస రజతోత్సవ సభలో మాజీ సీఎం, ఆ పార్టీ అధ్యక్షుడు కేసీఆర్.. కాంగ్రెస్ ప్రభుత్వంపై చేసిన విమర్శలకు సీఎం ఘాటుగా ప్రతిస్పందించారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ నాడు కోతుల గుంపునకు అప్పగించినట్లయ్యిందని ధ్వజమెత్తారు. ''వంద ఎలుకల్ని తిన్న పిల్లి తీర్థయాత్రకు వెళ్లినట్లు.. కేసీఆర్ వరంగల్ వెళ్లారు. అక్కడికి వెళ్లి పాపాలు కడిగేసుకున్నానని అనుకుంటున్నారు. కానీ అబద్ధాలు మాట్లాడి ఇంకో తప్పు చేశారు. ఆ సభలో నా పేరు కూడా పలకలేకపోయారు. కేసీఆర్ మాటల్లో.. కళ్లలో విషం కనిపించింది. కడుపునిండా విషం పెట్టుకుని విద్వేషపూరిత ప్రసంగంతో ప్రజల్ని రెచ్చగొట్టి ఏం చేయాలనుకుంటున్నారు? పదేళ్లు మేమే అధికారంలో ఉంటాం. మీ చరిత్ర ఫామ్‌హౌస్‌లోనే ముగుస్తుంది. సంక్షేమ పథకాలు ఆగిపోయాయని మాట్లాడారు. రైతుబంధు, ఆరోగ్యశ్రీ, ఉచిత విద్యుత్తు, షాదీ ముబారక్, కల్యాణలక్ష్మి వీటిలో ఏది ఆగిపోయింది? మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, నిరుద్యోగులకు ఉద్యోగాలివ్వడం మీకు కనిపించలేదా? గత 16 నెలలుగా ప్రతిపక్ష నాయకుడిగా రూ.65 లక్షల జీతభత్యాలు, పోలీసు భద్రత, వాహనాలు వినియోగించుకున్నారు. ఇంట్లో నుంచి కాలు కదపకుండానే ఇలా చేయొచ్చని ఏ చట్టంలో ఉంది? కాళేశ్వరం, రుణమాఫీ, ఎస్సీ వర్గీకరణ, కులగణన, రైతుబంధుపై చర్చిద్దామా? తమకు ఎవరేం చేశారో ప్రజలకు తెలుసు. ప్రభుత్వం ఇప్పటికే ప్రవేశపెట్టిన పథకాలతో పాటు కొత్త విధానాలను పకడ్బందీగా అమలు చేయాలంటే ప్రజలందరి సంపూర్ణ మద్దతు అవసరం. జనరంజకమైన పాలన అందిస్తాం. మేం చేసిన పనిని చెప్పుకోలేకపోతున్నామని కొందరు అంటున్నారు. ఇక్కడున్న విద్యార్థులే మాకు వారధులు.

**బసవన్న ఒక విప్లవకారుడు**

సామాజిక చైతన్యం కలిగించిన సంఘసంస్కర్తగా సమాజంలో అనేక మార్పులకు 12వ శతాబ్దంలోనే పునాదులు వేసిన విప్లవకారుడు మహాత్మ బసవేశ్వర. ఆయన స్ఫూర్తితోనే దేశంలో పంచాయతీరాజ్ వ్యవస్థను తెచ్చుకున్నాం. బసవన్నలోని సామాజిక స్పృహ ప్రభావం మా పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీపై ఎంతో ఉంది. కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు 150 రోజులపాటు జరిగిన 4,000 కి.మీ. పాదయాత్రలో బసవన్న పేరు ప్రస్తావించకుండా రాహుల్‌గాంధీ ఏ రోజూ ప్రసంగించలేదు. కొడంగల్‌లో ఎమ్మెల్యేగా నేను పలుమార్లు గెలుపొందడంలో లింగాయత్ సమాజం సంపూర్ణ మద్దతు ఉంది. వారు ఇక్కడ అడిగిన విషయాలను పరిశీలిస్తా. బసవేశ్వరుడి స్ఫూర్తితోనే మా ప్రభుత్వం పనిచేస్తుంది'' అని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు.

*** నేరుగా వ్యతిరేకించలేక ప్రభుత్వంపై చవాకులు: భట్టి**

కులగణన ద్వారా వెనకబడివర్గాలకు రాజకీయాల్లో, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తే... భారాస, భాజపా వీటిని నేరుగా వ్యతిరేకించే ధైర్యం లేక.. ప్రభుత్వం అన్ని విషయాల్లో విఫలమైందంటూ అవాకులు చవాకులు పేలుతున్నారని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మండిపడ్డారు. 70వ దశకంలో పీవీ నర్సింహారావు ప్రభుత్వం భూసంస్కరణలు తీసుకొస్తే వాటిని అడ్డుకునేందుకు ఇక్కడ ఉన్న కొంతమంది దొరలు జైఆంధ్ర ఉద్యమానికి మద్దతిచ్చి ప్రభుత్వాన్ని అస్థిరపరిచారని గుర్తుచేశారు. బసవేశ్వరుడి ఆలోచనల్ని తమ ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. అధికారాన్ని హోదా కోసం కాకుండా సమాజ పరివర్తన కోసం ఉపయోగిస్తూ.. బాధ్యతగా పనిచేస్తున్నామని తెలిపారు. వరంగల్ సభలో ప్రభుత్వంపై మాజీ సీఎం కేసీఆర్ చేసిన వ్యాఖ్యల్ని ఆయన తిప్పికొట్టారు.

*** కొందరికి ఇంకా జ్ఞానోదయం కాలేదు: పొన్నం**

బసవేశ్వరుడి కాలం నుంచి అసమానతలు తొలగించేందుకు ప్రయత్నాలు జరిగి నవసమాజం దిశగా అడుగులు వేస్తుంటే కొంతమందికి ఇంకా జ్ఞానోదయం కావడం లేదని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. రాష్ట్రంలో సామాజిక న్యాయం చేయాలని ప్రయత్నిస్తుంటే కొందరు ఇప్పటికీ నియంతృత్వ పోకడలో ఉన్నారని పరోక్షంగా భారాస నేతలను విమర్శించారు.

*** బసవన్న భవనానికి నిధులు కేటాయించాలి**

వీరశైవ లింగాయత్‌లకు మేలు చేసిన రాజకీయ పార్టీ కాంగ్రెస్ మాత్రమేనని జహీరాబాద్ ఎంపీ, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు సురేశ్ షెట్కార్ అన్నారు. వైఎస్ రాజశేఖరరెడ్డి సీఎంగా ఉండగా తమను బీసీల్లో కలిపారని, రేవంత్‌రెడ్డి సర్కారు లింగాయత్ బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేసిందని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో బసవభవనం కోసం స్థలం, రూ. 10 కోట్లు కేటాయిస్తూ జీవో ఇచ్చినా అమలు కాలేదని, ఇందుకోసం రూ.1012 కోట్లు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్‌అలీ, వేం నరేందర్‌రెడ్డి, వేణుగోపాల్‌రావు, కాంగ్రెస్ నేత వి.హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డైరీని, మహాత్మ బసవేశ్వర ప్రత్యేక సంచికను సీఎం విడుదల చేశారు.

# కులగణనకు సై

**ఏప్రిల్ 30, సమయం న్యూస్, ఢిల్లీ:** దేశంలో త్వరలో మొదలయ్యే జనాభా లెక్కల సేకరణతోపాటు కులగణన చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధ్యక్షతన బుధవారం జరిగిన రాజకీయ వ్యవహారాల క్యాబినెట్ కమిటీ (సీసీపీఏ) సమావేశం దీనికి ఆమోదముద్ర వేసింది. ఇటీవలి కాలంలో లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ ఎక్కడ పర్యటించినా కులగణనపైనే ప్రధానంగా మాట్లాడుతున్నారు. జనాభా ప్రాతిపదికన ప్రజలకు ప్రాతినిధ్యం కల్పిస్తామని హామీ ఇస్తున్నారు. కాంగ్రెస్ పాలిత తెలంగాణ, కర్ణాటకలతోపాటు.. ఎన్డీయే కూటమి చేతిలో ఉన్న బిహార్ కూడా కులగణన చేపట్టింది. దీంతో దేశవ్యాప్తంగా అన్ని వైపులనుంచి డిమాండ్ పెరుగుతూ వచ్చింది. కులగణన చేపట్టేలా కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించాలని బీసీ సంఘాలు సుప్రీంకోర్టుకూ వెళ్లాయి. దాంతో పార్లమెంటులో దీనిగురించి వివిధ పక్షాలు ప్రశ్నించినప్పుడు ప్రస్తుతం ఈ అంశం కోర్టులో ఉన్నందువల్ల స్పందించలేమని కేంద్రం పలుమార్లు సమాధానం ఇచ్చింది. ఈ ఏడాది చివర్లో బిహార్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న తరుణంలో ఎట్టకేలకు ఓకే చెప్పింది. త్వరలోనే ఈ నిర్ణయం ఆచరణలోకి వస్తుందని ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. ఇప్పటికే జనాభా లెక్కల సేకరణ ప్రక్రియ ఐదేళ్లు ఆలస్యమైంది. ఈ పనికి రూ.13,000 కోట్లు ఖర్చవుతుందని అంచనా.

**కాంగ్రెస్ ప్రభుత్వాలు వ్యతిరేకిస్తూ వచ్చాయి: వైష్ణవ్**

కాంగ్రెస్ ప్రభుత్వాలు ఇప్పటివరకు కులగణనను వ్యతిరేకిస్తూ వచ్చాయని సమాచార, ప్రసారశాఖల మంత్రి అశ్వినీ వైష్ణవ్ విలేకరుల సమావేశంలో చెప్పారు. ''స్వాతంత్ర్యానంతరం ఏ జనగణనలోనూ కులగణన చేయలేదు. కులాలవారీ లెక్కలపై క్యాబినెట్‌లో చర్చిస్తామని 2010లో అప్పటి ప్రధానమంత్రి మన్మోహన్‌సింగ్ లోక్‌సభలో హామీ ఇచ్చారు. మంత్రివర్గ ఉపసంఘం కూడా ఏర్పాటుచేశారు. అప్పట్లో అత్యధిక రాజకీయ పార్టీలు కులగణనకు అనుకూలంగా అభిప్రాయం వ్యక్తంచేశాయి. అయినప్పటికీ ప్రభుత్వం కులగణనకు బదులు 'సామాజిక, ఆర్థిక కుల గణన' (ఎస్ఈసీసీ) నిర్వహించింది. కాంగ్రెస్, విపక్ష కూటమి పార్టీలు కులగణన అంశాన్ని కేవలం తమ రాజకీయ ప్రయోజనాలకోసం ఉపయోగించుకుంటూ వచ్చాయి. రాజ్యాంగం ప్రకారం జనగణన పూర్తిగా కేంద్ర ప్రభుత్వ పరిధిలోని అంశం. అయినప్పటికీ పలు రాష్ట్రాలు సర్వే రూపంలో కులగణనను చేపట్టాయి. కొన్ని సక్రమంగా చేసినా, మరికొన్ని మాత్రం పారదర్శకత లేకుండా రాజకీయ దృష్టితో వ్యవహరించాయి. మేం కులగణనను ఒక సర్వేలా కాకుండా జనగణనలో భాగంగానే పారదర్శకంగా సమ్మిళితం చేయాలని నిర్ణయించాం. సామాజిక విలువలు, ప్రయోజనాలను కాపాడటానికి కేంద్రం కట్టుబడి ఉందని ఈ నిర్ణయం నిరూపించింది'' అని అశ్వినీవైష్ణవ్ వివరించారు. షిల్లాంగ్‌సిల్చార్ మధ్య 166 కి.మీ. మేర నాలుగు వరసల జాతీయ రహదారి ప్రాజెక్టును రూ.22,864 కోట్లతో చేపట్టేందుకు ఆర్థిక వ్యవహారాల క్యాబినెట్ కమిటీ ఆమోదం తెలిపింది. 2025..26 సీజన్‌కు చెరకు కొనుగోలు ధరను 4.41% పెంచి క్వింటాలుకు రూ.355గా నిర్ణయించింది. రికవరీ రేటు 10.25% ఉంటే ఇది వర్తిస్తుంది.

**ఇది మా విజయం: విపక్షాలు**

కులగణనకు ప్రభుత్వం అంగీకరించడం తమ విజయమని, ఒత్తిడికి ఎట్టకేలకు భాజపా తలొగ్గాల్సి వచ్చిందని విపక్షం పేర్కొంది. నిర్దిష్ట గడువులోగా దీనిని పూర్తిచేయాలని విజ్ఞప్తి చేసింది. పూర్తి పారదర్శకతతో పని ప్రారంభించడానికి కేంద్రం సత్వరం నిధులు కేటాయించాలని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే డిమాండ్ చేశారు. జనాభా లెక్కల సేకరణకు ప్రస్తుత బడ్జెట్లో రూ.575 కోట్లే కేటాయించారని గుర్తుచేశారు. సమాజాన్ని కుల ప్రాతిపదికన విపక్షాలు విభజిస్తున్నాయని ఆడిపోసుకుంటున్న ప్రధాని మోదీ ఈ సామాజిక న్యాయ విధాన అమలును పదేపదే తప్పించుకుంటూ వచ్చారని ఆయన విలేకరుల సమావేశంలో విమర్శించారు. కుల గణాంకాలు లేకుండా అర్థవంతమైన సామాజిక న్యాయం, సాధికారతల అమలు అసంపూర్ణంగానే ఉంటుందన్నారు. చాలాకాలం నుంచి తాము చేస్తున్న డిమాండుపై ఇప్పటికైనా కేంద్రం స్పందించడం సంతోషకరమని పార్టీ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ వ్యాఖ్యానించారు. దీనికోసం తాము చేసిన పోరాటాన్ని 'ఎక్స్'లో పంచుకున్నారు. కులగణన అవసరమని, భాగస్వామ్య న్యాయం లేకుండా అందరి పురోగతి సాధ్యం కాదని చెప్పారు. సోషలిస్టులు గత 30 ఏళ్లుగా దీనిని కోరుతున్నారని ఆర్జేడీ అధినేత లాలూప్రసాద్ యాదవ్ గుర్తుచేశారు.

# విశాఖకు మరో నగ

(మొదటి పేజీ తరువాయి)

పనుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా మే 2న ప్రధాని మోదీ.. యూనిటీ మాల్ నిర్మాణానికి వర్చువల్‌గా శంకుస్థాపన చేయనున్నారు. 2026 మార్చి నాటికి మాల్‌ను పూర్తి చేసి అందుబాటులోకి తెచ్చేలా రాష్ట్ర ప్రభుత్వం కార్యాచరణ ప్రణాళికను రూపొందించింది. కేంద్రం రూ.172 కోట్లను 50 ఏళ్ల కాలానికి వడ్డీ లేని రుణంగా ఇస్తుంది.

**5 ఎకరాల విస్తీర్ణంలో నిర్మాణం**

* మధురవాడ రెవెన్యూ గ్రామం పరిధిలోని సర్వే నంబర్ 426/2లోని 5 ఎకరాల విస్తీర్ణంలో యూనిట్ మాల్ నిర్మాణానికి ప్రభుత్వం ఆమోదం తెలిపింది.
* రుషికొండ బీచ్‌కు 5 కిలోమీటర్ల దూరంలో కొండ ఏటవాలు ప్రాంతంలో సముద్రాన్ని ఆనుకుని నిర్మించనున్నారు.
* జీ+4లోని మొదటి, రెండు అంతస్తుల్లో 62 దుకాణాలను ఏర్పాటు చేయనున్నారు.
* వన్ డిస్ట్రిక్ట్‌వన్ ప్రొడక్ట్, భౌగోళిక గుర్తింపు కింద దేశవ్యాప్తంగా ఎంపిక చేసిన ఉత్పత్తుల అమ్మకాలకు వీటిని కేటాయించనున్నారు.
* మూడో అంతస్తు నుంచి సముద్రాన్ని వీక్షించేలా (సీ వ్యూ) ఏర్పాటు ఉంటుంది.
* నాలుగో అంతస్తులో కన్వెన్షన్ హాల్, రెండు మినీ థియేటర్లు ఉంటాయి. రిటైల్ స్టోర్లు, ఫుడ్ అండ్ బెవరేజ్ ఔట్‌లెట్లు, వినోద సదుపాయాలు, ఫిట్‌నెస్ సెంటర్లు, బ్యాంకు శాఖలు, ఫర్నిచర్ స్టోర్లు కూడా వస్తాయి.
* వీటిపై వచ్చే ఆదాయం ఆధారంగా కేంద్రం ఇచ్చిన రుణాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీరుస్తుంది.

# పదిలో రికార్డుస్థాయి ఉత్తీర్ణత 92.78 % పాస్

(మొదటి పేజీ తరువాయి)

విద్యార్థులు పరీక్షలు రాయగా 4,60,519 మంది పాసయ్యారు. గత ఏడాది కన్నా ఈసారి 1.47 శాతం ఉత్తీర్ణత పెరిగింది. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బుధవారం హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో ఫలితాలను విడుదల చేశారు. బాలుర ఉత్తీర్ణత 91.32 శాతం కాగా.. అమ్మాయిలు 94.26 శాతం మంది ఉత్తీర్ణులయ్యారు. మహబూబాబాద్ జిల్లా 99.29 శాతంతో ప్రథమ స్థానంలో నిలవగా.. ఆ తర్వాత సంగారెడ్డి (99.09%), జనగామ 98.81 శాతంతో రెండు, మూడు స్థానాల్లో నిలిచాయి. వికారాబాద్ జిల్లా 73.97 శాతంతో అట్టడుగున నిలిచింది. రాష్ట్రంలోని 11,554 పాఠశాలల నుంచి విద్యార్థులు పరీక్షలు రాయగా.. అందులో 4,629 బడుల్లో 100 శాతం మంది ఉత్తీర్ణులయ్యారు. అంటే 40 శాతం పాఠశాలల్లో పరీక్ష రాసిన వారందరూ పాసయ్యారు. రెండు ప్రైవేటు పాఠశాలల్లో ఒక్క విద్యార్థీ ఉత్తీర్ణులు కాకపోవడం గమనార్హం. పాఠశాల విద్యాశాఖ పరిధిలోని టీజీ గురుకుల పాఠశాలలు 98.79 శాతంతో ఉత్తీర్ణతలో అగ్రస్థానంలో నిలిచాయి. తప్పిన వారికి జూన్ 3 నుంచి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు జరగనున్నాయి. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ ఈ ఫలితాలు ప్రభుత్వ పనితీరుకు గీటురాయి అని వ్యాఖ్యానించారు. ప్రైవేటు పాఠశాలల కంటే రెసిడెన్షియల్ పాఠశాలల్లోనే ఉత్తీర్ణత శాతం మెరుగ్గా ఉందని, అందుకు కారణమైన అధికారులను అభినందించారు.

# వాహన టారిఫ్‌లకు ట్రంప్ ఊరట

(మొదటి పేజీ తరువాయి)

తగ్గడంతో పాటు ప్రపంచ విపణుల్లో అమెరికా ఉత్పత్తుల పోటీ సామర్థ్యంపై ప్రభావం పడొచ్చంటూ వాహన కంపెనీలు, విశ్లేషకులు సంకేతాలు ఇచ్చిన నేపథ్యంలో పై పరిణామం చోటుచేసుకుంది. తాజా అధికారిక ఆదేశాల ప్రకారం... అమెరికాకు దిగుమతయ్యే వాహనాలకు 25% టారిఫ్‌లు కొనసాగుతాయి. అయితే విదేశీ విడిభాగాలతో అమెరికాలో అసెంబ్లింగ్ ప్రక్రియను పూర్తి చేసుకున్న వాహనాలు రెండేళ్ల పాటు పాక్షిక రీఎంబర్స్‌మెంట్‌కు అర్హత సాధిస్తాయి. 2026 మే 1 లోపు అమెరికాలో తయారైన కార్ల విలువలో 3.75 శాతానికి సమానమైన రీఎంబర్స్‌మెంట్ లభిస్తుంది. ఆ తర్వాత నుంచి 2027 ఏప్రిల్ 30 వరకు తయారయ్యే కార్లకు ఈ రిబేట్ పరిమితి కారు విలువలో 2.5 శాతంగా ఉండనుంది. తొలి ఏడాదిలో అమెరికాలో అసెంబ్లింగ్ అయిన కారు విలువలో 15 శాతానికి; రెండో ఏడాదిలో కారు విలువలో 10 శాతానికి 25 శాతాన్ని సుంకాన్ని వర్తింపచేయడం ద్వారా పై రీఎంబర్స్‌మెంట్స్ పరిమితులను లెక్కించినట్లు తెలుస్తోంది. ఈ మార్పులు అమెరికాలో మరింత తయారీని పెంచేలా వాహన కంపెనీలు ముందుకు వచ్చేందుకు ఒక వారిధిగా పనిచేస్తాయని ట్రంప్ తెలిపారు.

# భక్తుల ప్రాణాలు తీసిన.. పాపం ఎవరిది?

(మొదటి పేజీ తరువాయి)

ఆంధ్రప్రదేశ్‌తోపాటు, పొరుగు రాష్ట్రాల నుంచి లక్షన్నర మంది భక్తులు తరలివస్తారు. సింహగిరంతా భక్తజన సంద్రమైపోతుంది. అటువంటి ఉత్సవానికి పకడ్బందీగా ఏర్పాట్లుచేసి, భక్తులకు ఎటువంటి సమస్యలూ తలెత్తకుండా చూడాల్సిన దేవాదాయశాఖ ఎలా వ్యవహరించిందో తెలిస్తే ఆశ్చర్యం కలుగుతుంది. చందనోత్సవం ఉందని తెలిసినా ఆలయ ఈవో సెలవుపై వెళ్లిపోయారు. అవగాహనలేని అధికారికి ఈవోగా అదనపు బాధ్యతలు అప్పగించారు. సీనియర్ అధికారిణికి ముఖ్య ఉత్సవ అధికారిగా నియమిస్తే.. ఆమె చేతులెత్తేసి తప్పుకున్నారు. క్రియాశీలకంగా ఉండని వేరొక అధికారికి ముఖ్య ఉత్సవ అధికారిగా బాధ్యతలిస్తే.. ఆయన ఉన్నారో? లేదో? సందేహమే అనేలా పనిచేశారు. ఇలా ఎవరికివారు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో వచ్చిన ఫలితమే.. గోడ కూలి ఏడుగురు భక్తులు ప్రాణాలు కోల్పోవడం. ఇప్పుడీ పాపం ఎవరిదనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ఏ అధికారిలోనూ సీరియస్‌నెస్ లేదనే విమర్శలు ఉన్నాయి. దేవాదాయశాఖలో దశాబ్దాల తరబడి పేరుకుపోయిన అలక్ష్య ధోరణికి ఈ ఘటన ఓ ఉదాహరణ.

**అధికారుల్లో సమన్వయమేదీ?**

గోడ కూలి భక్తులు మరణించిన విషయంలో.. దేవాదాయశాఖ నిర్లక్ష్యం, ఆ అధికారుల మధ్య సమన్వయం లేకపోవడం, ఎవరికి వారు ఏమీ పట్టనట్లు వ్యవహరించడం.. స్పష్టంగా కనిపిస్తోంది. ఏటా దర్శనాల విషయంలో గందరగోళం, 2023లో సామాన్య భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొని విమర్శలు రావడం వంటి అనుభవాలు ఉన్నాసరే.. అధికారులు సమన్వయంతో పనిచేయలేకపోయారు. ఆలయ ఈవో మొదలుకొని అంతా ఎవరికి వారుగా వ్యవహరించారు.

**ఈవోకు సెలవు ఎలా ఇస్తారు?**

సింహాచలం ఆలయ ఈవోగా ఉన్న వి.త్రినాథరావు మార్చి ఒకటి నుంచి మే 31 వరకు 92 రోజులపాటు సెలవుపెట్టి అమెరికా వెళ్లారు. సింహాచలం ఆలయానికి చందనోత్సవం అనేది అత్యంత కీలకం. ఉత్సవ తేదీ ఖరారైనాసరే త్రినాథరావు ఎందుకు సెలవు పెట్టారు? ఆయనకు ఎలా సెలవు మంజూరు చేశారనేది కూడా ప్రశ్నార్థకంగా మారింది. 2023లో చందనోత్సవం రోజున సరైన ఏర్పాట్లు చేయకపోవడంతో సామాన్య భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అప్పట్లో దీనిపై పెద్దఎత్తున విమర్శలు వచ్చాయి. అప్పుడు త్రినాథరావే ఈవోగా ఉన్నారు. ఇప్పుడు మళ్లీ ఆయనే ఈవోగా ఉండటంతో.. ఈసారి ఏదైనా జరిగితే ఇబ్బందులు పడాల్సి వస్తుందనే ఉద్దేశంతో ఆయన సెలవుపై వెళ్లినట్లు ఆ శాఖ వర్గాలు చెబుతున్నాయి.

# ఆకాంక్షలు తీరేలా.. అమరావతి

**ఏప్రిల్ 30, సమయం న్యూస్, అమరావతి:** 'తెలంగాణ ప్రజలు మా హైదరాబాద్, కర్ణాటక వాళ్లు మా బెంగళూరు, తమిళనాడు వాసులు మా చెన్నై అంటారు. మన రాష్ట్ర ప్రజలు కూడా మా అమరావతి అని గర్వంగా చెప్పేలా రాజధానిని నిర్మిస్తాం' అని ముఖ్యమంత్రి చంద్రబాబు హామీ ఇచ్చారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షలూ తీరే విధంగా రాజధాని నిర్మాణం జరుగుతుందని స్పష్టం చేశారు. ప్రధానమంత్రి పర్యటన నేపథ్యంలో తెదేపా మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, నేతలు, బూత్‌స్థాయి కార్యకర్తలతో ఆయన బుధవారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 'వైకాపా ప్రభుత్వంలో విధ్వంసానికి గురైన రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చాం. దీంతో తెదేపా, జనసేన, భాజపా కూటమిని ప్రజలు 93 శాతం స్ట్రైక్ రేట్‌తో గెలిపించారు. ఇప్పటికే ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా రాజధానికి భూములు సమీకరించాం. రాష్ట్ర భవిష్యత్తు కోసం రైతులు స్వచ్ఛందంగా భూములు ఇచ్చారు. గత పాలకులు మూడు రాజధానుల పేరుతో అమరావతిని నిర్వీర్యం చేశారు. రాష్ట్ర ప్రజలు, రాజధాని రైతుల పోరాటానికి ఇప్పుడు ఫలితం లభించింది' అని అన్నారు.

**రాజధాని స్వయం ఆధారిత ప్రాజెక్టు**

'కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాజధానికి ప్రపంచ బ్యాంకు, ఏడీబీ రుణం ఇచ్చాయి. రాజధాని స్వయం ఆధారిత ప్రాజెక్టు. మూడుఏళ్లలోనే మౌలిక సదుపాయాలన్నీ కల్పిస్తాం. అమరావతి నిర్మాణం ద్వారా వచ్చే ఆదాయంతో రాష్ట్రంలో మరిన్ని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టవచ్చు' అని వివరించారు. హైదరాబాద్ అభివృద్ధిలో తెదేపా పాత్ర చెరగనిదని గుర్తు చేశారు. హైదరాబాద్ వల్లే తెలంగాణ రాష్ట్రానికి ఆదాయం వస్తోందని అన్నారు.

**ఏపీకే దేశంలో అత్యధిక పెట్టుబడులు**

'ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మే 2న రాజధాని అమరావతి పనుల పునఃప్రారంభ కార్యక్రమానికి వస్తున్నారు. రాజధానిలో చేపట్టే రూ.49,040 కోట్ల పనులకు శంకుస్థాపన చేస్తారు. దీనితో పాటు రాష్ట్రంలోని డీఆర్‌డీవో, డీపీఐఐటీ, ఎన్‌హెచ్ఏఐ, రైల్వేకు సంబంధించి రూ.57,962 కోట్ల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రంలోని తెదేపా శ్రేణులతో పాటు జనసేన, భాజపా కార్యకర్తలు కదిలిరావాలి' అని చంద్రబాబు పిలుపునిచ్చారు. 'ఆర్థిక కష్టాలున్నా.. ఈ 10 నెలల్లో పెద్దఎత్తున అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చేపట్టాం. పోలవరం ప్రాజెక్టును 2027 నాటికి పూర్తి చేస్తాం. విశాఖపట్నంలో టీసీఎస్ స్థాపన ద్వారా భారీగా ఉద్యోగాలు లభిస్తాయి. కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో ముందుకెళ్తున్నాయి. భోగాపురం విమానాశ్రయాన్ని కూడా శరవేగంగా నిర్మిస్తున్నాం. శ్రీసిటీలో ఎల్‌జీ కంపెనీ రూ.5 వేల కోట్లతో పెట్టుబడులు పెట్టనుంది. దేశంలో అత్యధిక పెట్టుబడులు మన రాష్ట్రానికే వస్తున్నాయి.

# ఇంట్లోకి దూసుకెళ్లిన కారు.. ఐదుగురు మెడికోల మృతి

(మొదటి పేజీ తరువాయి)

శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కోవూరు నియోజకవర్గం పోతిరెడ్డిపాళెం సమీపంలో జరిగిన ఈ రోడ్డు ప్రమాదంలో ఆరుగురు మృతి చెందగా, ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. నెల్లూరు నారాయణ వైద్య కళాశాలలో ఎంబీబీఎస్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న ఓ విద్యార్థి సోదరి వివాహ నిశ్చితార్థం బుధవారం బుచ్చిరెడ్డిపాళెంలో జరిగింది. ఆ వేడుకకు సుమారు 25 మంది వైద్య విద్యార్థులు హాజరయ్యారు. వీరిలో కొందరు మూడు కార్లలో వెళ్లగా.. మిగిలిన వారు బస్సులు, ఆటోల్లో చేరుకున్నారు. తిరుగు ప్రయాణంలో ఒక కారు ముందు వెళ్లగా.. రెండో కారు పోతిరెడ్డిపాళెం వద్ద పెట్రోల్ బంకు సమీపంలో అదుపుతప్పి.. రోడ్డుపై పల్టీలు కొడుతూ.. పక్కనే ఉన్న ఇంటిలోకి దూసుకెళ్లింది. ఆ ఇల్లు పూర్తిగా ధ్వంసమవగా.. అందులో నివసిస్తున్న ఎన్.వెంకటరమణయ్య (56) మృతి చెందారు. కారులో ఆరుగురు వైద్య విద్యార్థులు ఉండగా, ఇద్దరు అక్కడికక్కడే దుర్మరణం చెందారు. మరో నలుగురిని నెల్లూరులోని ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ ముగ్గురు ప్రాణాలు విడిచారు. మృతుల్లో అనంతపురానికి చెందిన కె.అభిషేక్‌రాజ్ (22), నెల్లూరు జిల్లా సంగం మండలం సిద్ధిపురానికి చెందిన గుండ్ల జీవన్‌చంద్రారెడ్డి (22), ప్రకాశం జిల్లా ఒంగోలుకు చెందిన గుర్రం యజ్ఞేష్ (21), అనంతపురం జిల్లా ధర్మవరానికి చెందిన ఎల్.నరేష్‌నాయక్ (22), తిరుపతి ప్రశాంతినగర్‌కు చెందిన గోను అభిసాయి పురుషోత్తం (21) ఉన్నారు.

epaper.samayamdaily.net APTEL/2006/18267
సమయం
మన గొంతుకే.. మన పత్రిక






## తెలంగాణ ఉద్యమకారుడు, బోధన్ వాసి మారోజు సుధాకర్ చారికి, శ్రీకాంత్ చారి మెమోరియల్ అవార్డు

హైదరాబాద్, ఏప్రిల్ 30, సమయం న్యూస్ : హైదరాబాద్ పెద్దబావి మల్లారెడ్డి గార్డెన్స్ లో బుధవారం రోజున తెలంగాణ రాష్ట్ర భాషా సంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన "నింగి నేల మేము సైతం" కార్యక్రమంలో శ్రీకాంత్ చారి మెమోరియల్ అవార్డ్స్ ప్రదానం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ తొలి శాసనసభాపతి సిరికొండ మధుసూదనాచారి, తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని ముందుండి నడిపించిన ఓయూ జేఏసీ నేత దరువు అంజన్న ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వారి సన్నిధిలో బోధన్ పట్టణానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు, కళాకారుడు మారోజు సుధాకర్ చారికి కాసోజు శ్రీకాంత్ చారి మెమోరియల్ అవార్డు ప్రదానం చేయబడింది. తెలంగాణ రాష్ట్ర సాధనలో సాహసోపేతంగా పాలుపంచుకున్న సుధాకర్ చారి సేవలను గుర్తించి ఈ పురస్కారం లభించింది. ఈ అవార్డు తెలంగాణ ఉద్యమ యోధుల సేవలను గుర్తించడంలో ఒక మైలురాయిగా నిలిచింది.

# కులమతాలకతీతంగా సమానత్వాన్ని బోధించిన వ్యక్తి బసవేశ్వరుడు

**: సబ్ కలెక్టర్ వెల్లడి**

బోధన్ పట్టణం, ఏప్రిల్ 30, సమయం న్యూస్ : నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలో సబ్ కలెక్టర్ కార్యాలయంలో బుధవారం రోజున అక్షయ తృతీయ సందర్భంగా జగత్ జ్యోతి, విశ్వగురు మహాత్మ బసవేశ్వర మహారాజ్ 892వ జయంతోత్సవ కార్యక్రమంను ప్రభుత్వం తరపున అధికారికంగా సబ్ కలెక్టర్ వికాస్ మాహతో చేతుల మీదుగా ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ బసవేశ్వరుని చిత్రపటానికి పూలమాల, దీపారాధన చేసి వీరశైవ సమాజ్ బంధువులందరికీ బసవ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది వీరశైవ లింగాయత్ సమాజ్ జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వరరావు దేశాయి వీరశైవ జంగమ జిల్లా సంచాలకులు పురాణే అజయ్ కుమార్, పట్టణ అధ్యక్షుడు నర్సింగప్ప ఆధ్వర్యంలో బసవేశ్వర చిత్రపటానికి పూలమాలలు సమర్పించారు. ఈ సందర్భంగా సబ్



కలెక్టర్ వికాస్ మహతో, లింగాయత్ సమాజ్ జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర దేశాయ్, పురాణే అజయ్ కుమార్ మాట్లాడుతూ కర్ణాటక రాష్ట్రంలోని బాగేవాడి గ్రామం బసవేశ్వరునీ జన్మస్థలం. తండ్రి మాదిరాజు, తల్లి మాదాంబ. చిన్నతనం లోనే శైవ పౌరాణిక గాథలను చదివి కర్మకాండ పై అపనమ్మకం పెరిగింది. ఉపనయనం చేయాలన్న తల్లిదండ్రుల అభిప్రాయాన్ని తిరస్కరించి బసవుడు కూడల సంగమేశ్వరుని ధ్యానించేందుకు పుణ్యక్షేత్రం కూడలసంగమ చేరాడనీ, 12వ శతాబ్దంలో కర్ణాటకను పరిపాలించిన రాజు బిజ్జలుని కోర్టులో భాండాగారాధికారిగా చేరి, భక్తి, న్యాయ పరాయణతతో "భక్త భండారి"గా ప్రసిద్ధి చెందాడు. బిజ్జలుని ప్రధానామాత్యుడిగా ఎదిగిన బసవేశ్వరుడు వచన సాహిత్యానికి పునాది వేశారు. కులమతాలకతీతంగా సమానత్వాన్ని బోధిస్తూ వచనాల ద్వారా ప్రజలను చైతన్యపరిచారు. బసవేశ్వరుడు స్థాపించిన "అనుభవ మండపం" అన్నది నేటి ప్రజాస్వామ్యానికి ఆదర్శంగా నిలిచింది. వివిధ కులాల వారు అక్కడ సమస్యలు చెప్పుకునే అవకాశముండేది. బసవేశ్వరుడు శివుడే సత్యం, శివుడికి రూపం లేదు, కుల, మత, లింగ భేదాలు లేవు, విగ్రహారాధన వ్యతిరేకం, దేహమే దేవాలయం, శ్రమే సౌందర్యం, ఆహారం, నివాసం, విద్య, వైద్యం - మానవుని హక్కులనీ ఇలా పలు తత్వాలను, వచనాలను బోధించారనీ అన్నారు. బసవేశ్వరుని వచనాలు తెలుగులో పాల్కురికి సోమనాథుడు రచించిన సవపురాణం ద్వారా ప్రజలలోకి చొచ్చుకుపోయాయి. ఆయన స్థాపించిన సిద్ధాంతాల ఆధారంగా లింగాయత ధర్మం అభివృద్ధి చెందింది. నేటికీ బసవేశ్వరుని బోధనలు సామాజిక సమానత్వానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయనీ ప్రతి ఒక్కరూ బసవేశ్వరుని తత్వాలను, వచనాలను పాటించాలని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో ఏవో వెంకటేశం సబ్ కలెక్టర్ కార్యాలయ సిబ్బంది, వీరశైవ జంగమ లింగాయత్ సమాజ ప్రముఖులు మాధవరావు పటేల్, యాదవరావు పటేల్, విట్టల్ అప్ప, ప్రభు అప్ప, వీరభద్రరావు శివకుమార్, దిలీప్ కుమార్, పంచాక్షరి అప్ప తదితర ప్రముఖులు పాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోలు కేంద్ర్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్

జిన్నారం, ఏప్రిల్ 30, సమయం న్యూస్ : సంగారెడ్డి జిల్లా మండల కేంద్రమైన జిన్నారంలో బుధవారం రోజు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్న రైతులతో ఆమె మాట్లాడుతూ ఐకెపి సెంటర్ లో సరైన వసతులు కల్పిస్తున్నారా లేక ఏమైనా ఇబ్బందులు, సమస్యలు ఉన్నాయా అని ఆమె అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఐకెపి సెంటర్లలోనే మీరు పండించిన ధాన్యాన్ని విక్రయించాలని కోరారు రైతుల పండించిన మొత్తం ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని ఆమె తెలిపారు. కొనుగోలు కేంద్రానికి వచ్చిన ధాన్యాన్ని ఆమె పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రవీందర్ రెడ్డి, స్థానిక తహసిల్దార్ బిక్షపతి, ఏపీఎం నరేందర్ కుమార్, మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్, రైతులు పాల్గొన్నారు.

# అక్షయ తృతీయ ప్రత్యేకం

## : బాల్య వివాహాల నిరోధానికి సాధన సంస్థ ప్రజావేధన కార్యక్రమం

బోధన్ పట్టణం, ఏప్రిల్ 30, సమయం న్యూస్ : అక్షయ తృతీయ రోజును పురస్కరించుకొని బాల్య వివాహాల నివారణకు జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్, యాక్సెస్ టు జస్టిస్ ప్రాజెక్ట్ భాగంగా సాధన సంస్థ ప్రత్యేక ప్రచారాన్ని చేపట్టింది. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని గురుద్వారా సాహెబ్ లంగర్ హాల్ లో కమ్యూనిటీ సోషల్ మొబిలైజర్ చరణ్ సింగ్ ఆధ్వర్యంలో బుధవారం సమావేశం నిర్వహించబడింది. ఈ ప్రచార కార్యక్రమం ద్వారా వివాహాల్లో ముఖ్య భూమిక నిర్వహించే మత పెద్దలు, పురోహితులు, మత నాయకులు




బాల్యవివాహాలను అరికట్టే విధంగా చైతన్యం కల్పించడమే ముఖ్య ఉద్దేశం. గత సంవత్సరం కాలంలో నవిపేట, నిజామాబాద్ మండలాల్లోని 50 గ్రామాల్లో బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని నిర్వాహకులు తెలిపారు. ఈ ఏడాది అక్షయ తృతీయ సందర్భంగా, జిల్లాలోని దేవాలయాలు, చర్చీలు, మసీదులు, గురుద్వారాలు వంటి పవిత్ర ప్రదేశాల్లో మత పెద్దలతో చర్చలు జరిపి, బాల్యవివాహాలపై నిరోధానికి సహకారం కోరడం జరిగింది. బాల్యవివాహం జరిపితే రెండు సంవత్సరాల జైలు, లక్ష రూపాయల జరిమానా ఉంటాయని తెలపడం జరిగింది. గురుద్వారా బాబాజీ గుర్మిత్ సింగ్ మాట్లాడుతూ బాల్య వివాహాల నిర్మూలనలో సాధన సంస్థకు పూర్తి సహకారం అందిస్తామని స్పష్టం చేశారు. బాల్యవివాహాలపై సమాచారం ఉంటే వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 లేదా పోలీస్ 100 కి సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ప్రేమ్ సింగ్, సంజయ్ సింగ్, సులెందర్ సింగ్, టైలరింగ్ ట్యూటర్ నజ్మ సహా పలువురు సిక్కు సోదరులు పాల్గొన్నారు.



## నేటి నుంచి యోగ సమ్మర్ క్యాంప్

* **యోగ ట్రైనర్ కమలా రాణి**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 30(సమయం న్యూస్): జిల్లా యువజన క్రీడల కార్యాలయం ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డి.ఎస్.పి కార్యాలయం ఎదురుగా ఉన్న చుంచుపల్లి హై స్కూల్ ఆవరణలో గురువారం నుండి ఉచిత యోగ శిక్షణ తరగతులు ప్రారంభం అవుతాయని ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని యోగ సీనియర్ ట్రైనర్ కమలా రాణి బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రతిరోజు ఉదయం 6 గంటలకు యోగా కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. 15సంవత్సరాల లోపు పిల్లలందరూ హాజరై యోగ చేసి ఆరోగ్యంతో పాటు జ్ఞాపక శక్తీ పెరగడానికి మంచి ఆలోచనలు మంచి నడవడిక అలవరచు కోవాలని తెలిపారు. యోగ కార్యక్రమానికి అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కమలా రాణి పేర్కొన్నారు.

# సింగరేణి విద్యాసంస్థల్లో ముందే ఫీజులు వసూలు చేయవద్దు

* **దీనికి సంబంధించిన సర్క్యులర్ ను యాజమాన్యం విడుదల చేయాలి**
* **విద్యార్థి సంఘం నేత కోట శివశంకర్ డిమాండ్**
* **సింగరేణి డైరెక్టర్(పా)కీ వినతిపత్రం**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 30(సమయం న్యూస్): సింగరేణి ఉమెన్స్ జూనియర్ కాలేజీలో డిగ్రీ అండ్ పీజీ కాలేజీలో ముందే ఫీజులు వసూలు చేయకుండా యాజమాన్యం ఒక సర్క్యులర్ జారీ చేయాల్సిన అవసరం ఉందని తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోట శివశంకర్డి మాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం కోట శివశంకర్ సింగరేణి డైరెక్టర్(పా) కొప్పుల వెంకటేశ్వర్లను మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా శివశంకర్ మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సింగరేణి ఉమెన్స్ జూనియర్ కళాశాల డిగ్రీ అండ్ పీజీ కాలేజీలో నిరుపేద ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థుల దగ్గర ముఖ్యంగా ఫీజు రియంబర్స్మెంట్ వచ్చే విద్యార్థుల దగ్గర ముందే ఫీజు వసూలు చేయకుండా మొత్తం చదువులు అయిపోయిన తర్వాత పాస్ అయి ఫీజు రియంబర్స్మెంట్ రాకపోతే మాత్రమే నిరుపేద ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థుల దగ్గర ఇంటర్మీడియట్ అయిపోయిన తర్వాత డిగ్రీ పీజీ అయిపోయిన తర్వాత సర్టిఫికెట్లు తీసుకొని బయటికి వెళ్లిపోయేటప్పుడు ఫీజు బకాయిలను వసూలు చేయాలని సూచించారు. అలా సింగరేణి యాజమాన్యం ఒక సర్క్యులర్ జారీ చేయాలని కోరారు. సింగరేణి కాలేజీలో జూనియర్ కళాశాలలో నిరుపేద ఎస్సీ విద్యార్థుల దగ్గర ఫీజులు వసూలు చేస్తున్నారని గతంలో నేషనల్ ఎస్సీ కమిషన్ లో ఫిర్యాదు అందగానే నేషనల్ ఎస్సీ కమిషన్ దగ్గర అప్పటి సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ శ్రీధర్ రాతపూర్వకంగా నిరుపేద ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థినీళ దగ్గర ఎవరి దగ్గర ఫీజులు వసూలు చేయమని నేషనల్ ఎస్సీ కమిషన్ లో రాతపూర్వకంగా హామీ ఇవ్వడం జరిగిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. సుమారు 12 సంవత్సరాలు ఫీజులు వసూలు చేయకుండా అంతా



సాఫీగా జరిగే సమయంలో పేద విద్యార్థులకు శాపంగా ముఖ్యంగా మహిళా విద్యార్థినీలకు చదువులకు దూరం చేయడానికి వచ్చిన ప్రస్తుత సింగరేణి ఎడ్యుకేషన్ సొసైటీకి సెక్రటరీగా వచ్చిన తరువాత మళ్ళీ నిరుపేద ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థినీలను చదువులకు దూరం చేయడానికి ముఖ్యంగా డిగ్రీ విద్యార్థుల దగ్గర ఫీజు రీయింబర్స్మెంట్ డబ్బులు రాకముందే నిరుపేద ఎస్సీ విద్యార్థినీల దగ్గర ఫీజులు వసూలు చేస్తున్నాడని ఇది ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కిందికి వస్తుందని వెంటనే ఆయనను ఆ పదవి నుంచి తొలగించాలని అంతేకాకుండా అతనిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు కింద కేసు నమోదు చేసి జైలుకు పంపాలని డిమాండ్ చేశారు. సింగరేణి యాజమాన్యం నేరుగా నిరుపేద ఎస్సీ విద్యార్థుల దగ్గర ఒక రూపాయి కూడా ఫీజు వసూలు చేయకూడదని ఒక సర్క్యులర్ జారీ చేయాలని గత శనివారం హైదరాబాదులో నేరుగా సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాంకి రాతపూర్వకంగా ఫిర్యాదు అందించడం జరిగిందని వివరించారు. అదేవిధంగా సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఆ వినతి పత్రాన్ని సింగరేణి డైరెక్టర్(పా)కి పంపించడం జరిగిందని తెలిపారు. సింగరేణి ఉమెన్స్ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ సింగరేణి ఎడ్యుకేషన్ సొసైటీ సెక్రటరీ చేసే అవినీతిపై కాలేజీ ఎట్ ఎడ్యుకేషన్ కమిషనర్ దేవసేన ఎంక్వయిరీ కమిటీ వేసిందని తెలిపారు. రామచంద్ర ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కి ఎవరైనా నేరుగా వెళ్లి రాతపూర్వకంగా ఫిర్యాదు అందించవచ్చని ఎంక్వయిరీ కూడా మొదలైందని నిరుపేద ఎస్సీ విద్యార్థినీలు ఎవరైతే ఫీజులు కట్టారో వాళ్ళు నిర్భయంగా ఎంక్వైరీ కమిటీ ముందు కట్టిన రిసిప్టురాతపూర్వకంగా ఎంక్వయిరీ ఆఫీసర్ కి ఫిర్యాదు అందించాలని విద్యార్థినిలకు పిలుపునివ్వడం జరిగిందని కోట శివశంకర్ పేర్కొన్నారు.

## అందాల పోటీలను రద్దు చేయాలి

* **జమాతే ఇస్లామి హింద్ అధ్యక్షుడు షేక్ అబ్దుల్ బాసిత్**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 30(సమయం న్యూస్): అతివల ఆత్మ గౌరవాన్ని కించపరిచే అందాల పోటీలను రద్దు చేయాలని జమాతే ఇస్లామి హింద్ అధ్యక్షుడు షేక్ అబ్దుల్ బాసిత్ బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అమ్మగా ఆలిగా తనయగా గౌరవంగా చూడాలసిన స్త్రీని వ్యాపార వస్తువుగా చేసి అందాల పోటీలు నిర్వహించడం హేయమైన చర్య అని అన్నారు. అత్యుత్తమ భారతీయ సంస్కృతిని అపహస్యం పాలు చేస్తూ అందాల పోటీలు నిర్వహించడం మంచిది కాదని




వేంటనే ఈ అందాల పోటీని నిర్వహించడం ఆపాలని రాష్ట్ర ముఖ్య మంత్రిని కోరారు. స్త్రీలను అందంతో కాదు వారి ఆత్మ గౌరవంతో చూడాలని పేర్కొన్నారు. అలాంటిది ప్రభుత్వమే అందాల పోటీలు నిర్వహించడం మంచిది కాదని అన్నారు. మహిళలను దృష్టిలో పెట్టుకొని అందాల పోటీలను రద్దు చేయాలని షేక్ అబ్దుల్ బాసిత్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.


# ఘనంగా శ్రీ భక్త మార్కండేయ విగ్రహా ప్రతిష్ట

* **తరలివచ్చిన భక్తజనం..**
* **హాజరై మొక్కులు తీర్చుకున్న ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి...**

రాయపోల్ ఎప్రిల్ 30 : రాయపోల్ మండల కేంద్రంలో గత మూడు రోజుల నుంచి పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ భక్త మార్కండేయ ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో చివరి రోజైన బుధవారం ఉదయం పద్మశాలి దంపతులతో హోమం కార్యక్రమం. 10 గంటలకు రోహిణి నక్షత్ర మిధున యుక్త మిధున లగ్న పుష్కరాంశమున మంత ప్రతిష్ట శ్రీ భక్త మార్కండేయ స్వామి మూర్తి మూర్తి. ప్రతిష్ట కార్యక్రమం భక్తుల జయ జయ ధ్వనుల మధ్య వైభవంగా శ్రీ భక్త మార్కండేయ ప్రతిష్ట అనంతరం గ్రామంలోని భక్తులు. పద్మశాలి సంఘం సభ్యులు. తండోపతండాలుగా ఆలయం వద్దకు చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కలు చెల్లించుకున్నారు. పురోహితులు వెంకటేశ్వర శర్మ. త్రివేణి వేణుగోపాల శర్మ. ఆంజనేయ శర్మ. పూజా కార్యక్రమాలు మూడు నుంచి నిర్వహించారు. ఈ ఉత్సవాల సందర్భంగా దుబ్బాక శాసన సభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి శ్రీ భక్త మార్కండేయకు మొక్కులు చెల్లించుకున్నారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని మొక్కులు చెల్లించుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. మూడు



రోజుల నుంచి మండల కేంద్రంలో భక్త మార్కండేయ ప్రతిష్ట ఉత్సవాలు కన్నుల పండుగ జరిగాయి. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

రాయపోల్ ఎప్రిల్ 30: రాయపోల్ మండల కేంద్రానికి చెందిన మాదాసు మురళి గౌడ్ పెళ్లి మనోహరాబాద్ లో బుధవారం జరగగా దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి. ప్రజాహిత ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మామిడి మోహన్ రెడ్డి. దుబ్బాక సమన్వయకర్త రణం శ్రీనివాస్ గౌడ్. సీనియర్ జర్నలిస్ట్ గల్వ మహేందర్ రెడ్డి. సీనియర్ నాయకులు సత్తు గారు కృష్ణారెడ్డి. సింగర బోయిన స్వామి. గల్వ దయాకర్ రెడ్డి చింతకింది మంజూరు. నవీన్ గౌడ్. కరుణాకర్ తదితరులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# భూ సమస్యల పరిష్కారానికే భూభారతి చట్టం

* **భూమి హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు అవకాశం**

రాయపోల్. ఏప్రిల్ 30: రైతులకు ఎదురయ్యే భూ సమస్యలను ఎప్పటి కప్పుడు పరిష్కరించేందుకే ప్రభుత్వం భూభారతి చట్టం తీసుకు వచ్చిందని, కార్యాలయానికి రైతులు వస్తే అధికారులు ఓపికతో సమాధానం చెప్పాలని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, కలెక్టర్ మను చౌదరి అన్నారు. బుధవారం దౌల్తాబాద్ మండల కేంద్రంలోని రైతు వేదికలో భూభారతి చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు. రాయపోల్ మండలం ఆరేపల్లి రైతు వేదికలో భూభారతి చట్టంలోని వివిధ అంశాలను జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ రైతులకు, ప్రజలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు భూభారతి చట్టం లో చక్కటి పరిష్కారం జరుగుతుందని, చట్టం పైన గ్రామాల్లో రైతులకు పూర్తి అవగాహన కల్పించాలని తెలిపారు. కొన్న భూమిని రిజిస్ట్రేషన్ చేసుకొని వారికి ఇప్పుడు కబ్జాలో ఉన్న భూములు వారి పేరు మీదకు రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి ఆస్కారం ఈ చట్టంలో ఉందన్నారు. రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పాలన పదివేల పోస్టులు నియమిస్తుందన్నారు. భూభా రతి చట్టం చేసేటప్పుడు కమిషన్ సలహాలు సూచనలు అడిగితే ప్రభుత్వం ఇచ్చిన భూములలో ఎస్సీ, ఎస్టీ ప్రజలు చాలామంది కబ్జాలో ఉన్నారు కానీ వారి పేరు మీద పట్టాలేక రైతు భరోసా పడక నష్టపోతున్నారని వారికి పట్టాలు అందించాలని విజ్ఞప్తి చేశామన్నారు. ఎస్సీ, ఎస్టీ అసైన్డ్ భూమిపై హక్కులు కలిగిన మోకా మీద లేకుండా కొంత మంది అమ్ముకున్న 1977 యాక్ట్ ప్రకారం అసైన్డ్ భూములు అమ్మడానికి వీల్లేదని రెగ్యులరైజేషన్ చేసే ఆప్షన్ ఉందని అనర్హులో చేతికి వెళ్తే వారి నుండి ప్రభుత్వం భూమి తీసుకొని అర్హులైన వారికి అందిస్తుందన్నారు. ప్రభుత్వ భూములు, ఎండోమెంట్, ఇతరత్రా భూములు ఎవరైనా కబ్జా చేసి ఉంటే వారికి నోటీస్ ఇచ్చి వెరిఫై చేసి నిజ నిర్ధారణ జరిపి నిర్ణీత కాలవ్యవధిలో ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. సర్వేనెంబర్ రీ సర్వే చేయడానికి సర్వే నెంబర్ లో ఉన్న భూ యజమానులను అందర్నీ పిలిపించి ఆమోదం తెలిపి రీ సర్వే నంబర్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. 8 వేల సర్వే, పది వేల గ్రామస్థాయిలో పోస్టులు భర్తీ చేసి అందరికీ రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసి ప్రజలకు పారదర్శకంగా జిల్లాస్థాయిలో అన్ని సమస్యలను పరిష్కారం జరగాలని ఈ చట్టం ప్రవేశపెట్టారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు సదానందం, చంద్రకళ, పిఎసిఎస్ చైర్మన్ వెంకటరెడ్డి, స్పెషల్ ఆఫీసర్ లింగమూర్తి, తహసిల్దార్ లు చంద్రశేఖర రావు, శ్రీనివాస్, ఎంపీడీవో వెంకట లక్ష్మమ్మ, బాలయ్య తదితరులు పాల్గొన్నారు....







## బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో ఆస్తిపన్ను వసూళ్లకు మంచి స్పందన

* **మున్సిపల్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి**



జిన్నారం, ఏప్రిల్ 30, సమయం న్యూస్ : బొల్లారం మున్సిపాలిటీలో ఎర్లీ బర్డ్ స్కీంకు మంచి స్పందన వచ్చిందని భారీ మొత్తంలో ఆస్తిపన్ను వసూలు జరిగాయని మున్సిపల్ కమిషనర్ టీ మధుసూదన్ రెడ్డి తెలిపారు. ఏప్రిల్ మాసంలో ఆస్తి పన్ను చెల్లింపుదారులకు, ఆస్తి పన్నుపై 5% రిబేటు వెసులుబాటు కల్పిస్తూ ప్రభుత్వం జారీ చేసిన ఎర్లీ బర్డ్ స్కీమును సద్వినియోగం చేసుకొని 202526 సంవత్సరానికి 13.36 కోట్ల ఆస్తిపన్ను కుగాను, నేటి వరకు 6.33 కోట్ల ఆస్తిపన్ను వసూలు చేయడం జరిగిందని ఆయన అన్నారు. మే నెల 1వ తేదీ నుండి ఆస్తిపన్ను బకాయిదారులకు డిమాండ్ నోటీసులు జారీ చేయడం జరుగుతుందని, డిమాండ్ నోటీస్ అందుకున్న వెంటనే ఆస్తి పన్ను బకాయి దారులు జరిమానా బారిన పడకుండ జూన్ నెలఆఖరిలోగా మొత్తం ఆస్తి పన్ను చెల్లించవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ రెవెన్యూ ఆఫీసర్ నర్సింలు, మేనేజర్ మల్లికార్జున స్వామి, మున్సిపల్ ఏఈ కృష్ణ, సీనియర్ అకౌంటెంట్ శ్రీకాంత్, వార్డ్ ఆఫీసర్లు, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పది ఫలితాల్లో విజయఢంఖా మోగించిన శ్రీ విజయసాయి విద్యార్థులు

బోధన్ పట్టణం, ఏప్రిల్ 30, సమయం న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మార్చ్ నెలలో నిర్వహించిన పదవ తరగతి పరీక్షల ఫలితాలను బుధవారం మధ్యాహ్నం 1గంటకు రవీంద్ర భారతిలో సీఎం రేవంత్ రెడ్డి విడుదల చేశారు. ఈ ఫలితాల్లో నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని శ్రీ విజయ సాయి ఉన్నత పాఠశాల మరోసారి తన విజయఢంఖా మ్రోగిస్తూ ప్రతిభను చాటింది. 100% ఉత్తీర్ణతనం సాధించింది. 600 మార్కులకు గాను పి.శ్రీనిధి, డి.ప్రతీక్ భగత్ లు 584 మార్కులు, ఎం. వైభవి, మిఫ్రా ఫాతిమా, కె.కౌశిక్ కళ్యాణ్ లకు 583 మార్కులు, 582 మార్కులతో ఇద్దరూ, 581 మార్కులతో ఇద్దరూ, 580 మార్కులతో ఇద్దరు, 33 మంది విద్యార్థులకు అన్ని సబ్జెక్టుల్లో ఏ1 గ్రేడ్లు సాధించారనీ, 100% ఉత్తీర్ణత సాధించామని పాఠశాల నిర్వాహకులు ఎస్.కృష్ణమోహన్ తెలిపారు. ఇంతటి ఘనవిజయానికి సహకరించిన తమ పాఠశాల ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర బృందానికి తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలుపుతూ, విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అందరి ప్రోత్సాహాలతో రానున్న రోజుల్లో మరిన్ని ఉత్తమ ఫలితాలను సాధిస్తూ ముందుకు సాగుతామని తెలిపారు. విద్యలో సరస్వతీ నిలయంగా ఉన్న బోధన్ పట్టణానికి మరింత వన్నె తెచ్చే విధంగా ఫలితాలు సాధించడం సాధించడం గర్వకారణంగా ఉందని అన్నారు.
















## శ్రీశ్రీశ్రీ మైసమ్మ దేవాలయ పదవ వార్షికోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

అంబర్ పేట, ఏప్రిల్, 30 (సమయం న్యూస్): గోల్నాక డివిజన్ జైస్వాల్ గార్డెన్స్ లో జరిగిన శ్రీశ్రీశ్రీ మైసమ్మ దేవాలయ 10వ వార్షికోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ మరియు కార్పొరేటర్లు విజయకుమార్ గౌడ్, అమృత. ఈ సందర్భంగా వార్షికోత్సవంలో పాల్గొన్న స్థానిక ప్రజాప్రతినిధులకు ఆలయ కమిటీ సభ్యులు సన్మానం చేశారు.

# తాగునీటి సమస్య లేకుండా చూడాలి

* **స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 30(సమయం న్యూస్): తాగునీటి సమస్య లేకుండా చూడాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ ఆదేశాల మేరకు జిల్లా స్థాయి నీరు పారిశుద్ధ్య మిషన్ సమీక్ష సమావేశంను బుధవారం ఐడిఓసి కార్యాలయం డి ఆర్ డి ఓ కార్యాలయం నందు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన సంబంధిత శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో భాగంగా జిల్లాలో నీరు పారిశుద్ధ్య అమలు, మరుగుదొడ్ల నిర్మాణం వినియోగం ప్రతి గ్రామానికి త్రాగునీటి సరఫరా పారిశుద్ధ కార్యక్రమాల ద్వారా వ్యర్థాల నిర్వహణ తదితర అంశాలపై సంబంధిత శాఖ అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ జిల్లాలో త్రాగునీటి సరఫరాలో తలెత్తే సమస్యలను త్వరితగతిన పరిష్కరించి ప్రజలకు తాగునీటి ఎద్దడి లేకుండా చూడాలని మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు. జిల్లాలో భూగర్భ జలాల పెంపొందించేందుకుగాను జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ప్రభుత్వ పాఠశాలలు ఆసుపత్రులు అంగన్వాడీ కేంద్రాలు రైతు వేదికలు అన్నిటిలో రైన్ వాటర్ హార్వెస్టింగ్ ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వైద్యశాఖ అధికారులు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఉపాధి హామీ పనులు జరుగు ప్రదేశాలలో ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాలలో మరుగుదొడ్లు విద్యుదీకరణ పనులు త్వరితను పూర్తి చేయాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో ఆసుపత్రుల్లో మహిళలు గర్భిణీ స్త్రీలు పిల్లలకు శానిటేషన్ పారిశుద్ధ్యంపై అవగాహన కల్పించాలన్నారు. విద్యాశాఖ అధికారులు ప్రతి పాఠశాల నందు ఇంకుడు గుంతల నిర్మాణం పాఠశాల ఆవరణలో ఔషధ మొక్కలు పాఠశాల విద్యార్థులకు ఔషధ మొక్కల గురించి అవగాహన కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేపట్టాలన్నారు. పాఠశాలల్లో సీడ్ బ్యాంకు ద్వారా విత్తనాల సేకరణ చేపట్టాలన్నారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ఆసుపత్రులు పాఠశాలలలో ఇన్సులిన్ ప్లాంట్స్ తులసి లెమన్ గ్రాస్ తిప్పతీగ తదితర ఔషధ మొక్కలను విస్తృతంగా నాటాలన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు జిల్లాలోని బోర్ ద్వారా వ్యవసాయం చేసే ప్రతి ఒక్క రైతు వ్యవసాయ క్షేత్రంలో ఫామ్ పౌండ్స్ నిర్మించాలన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా ఫామ్ పౌండ్స్ నిర్మాణం ఉచితంగా నిర్మించవచ్చు అన్నారు. భూగర్భ జలాలు పెంపొందించడం కోసం ఫామ్ పౌండ్స్ నిర్మాణాలు తప్పనిసరి అన్నారు. ఈ సంవత్సరం కనీసం 10,000 ఫామ్ పౌండ్స్ నిర్మించడమే లక్ష్యం అన్నారు. రైతు వేదికలలో ఇంకుడు గుంతలతో పాటు ప్లాంటేషన్ చేపట్టాలని వ్యవసాయ శాఖ అధికారులు ఆదేశించారు. జిల్లాలోని ఆసుపత్రులు పంచాయతీలలో వ్యర్థాల నిర్వహణ సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా వైద్య శాఖ అధికారి భాస్కర్ నాయక్, జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు, భూగర్భ జలాల అభివృద్ధి శాఖ ఏడి రమేష్, ఇరిగేషన్ ఈఈ అర్జున్ రావు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలి

* **ఎస్పీ రోహిత్ రాజు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 30(సమయం న్యూస్): శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలని ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పోలీస్ శాఖలో విధులు నిర్వర్తిస్తూ బుధవారం ఉద్యోగం విరమణ పొందిన ఏఎస్సై సోమేశ్వరరావుని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఎస్పీ కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖలో విధులు నిర్వర్తించి పదవీ విరమణ పొందిన అధికారులు సిబ్బంది తమ శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడపాలని అన్నారు. గత 40 సంవత్సరాలుగా ప్రజలకు సేవలు అందిస్తూ పోలీస్ శాఖలో వివిధ విభాగాలలో విధులను నిర్వర్తించి పదవీ విరమణ పొందిన సోమేశ్వరరావు సేవలు మరువలేనివి అని అన్నారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ పోలీస్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఇంచార్జి అధ్యక్షులు ఏసోబు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ పొందిన 13 మంది జిహెచ్ఎంసి ఉద్యోగులకు ఆత్మీయ వీడ్కోలు

హైదరాబాద్, ఏప్రిల్ 30: ప్రతి ఉద్యోగికి తాము అందించిన సేవలతోనే గుర్తింపు లభిస్తుందని అడిషనల్ కమిషనర్ వేణుగోపాల్ అన్నారు. జిహెచ్ఎంసి పరిధిలో వివిధ కేటగిరీల లో పనిచేసిన 13 మంది ఉద్యోగులకు ఉద్యోగ వయోపరిమితి పూర్తయిన నేపథ్యంలో జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో బుధవారం పదవీ విరమణ వీడ్కోలు సభను నిర్వహించి, వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అడిషనల్ కమిషనర్ వేణుగోపాల్ మాట్లాడుతూ... పదవీ విరమణ పొందుతున్న ఉద్యోగులందరూ తమ ఉద్యోగ జీవితంలో ఎంతో నిబద్ధత, అంకిత భావంతో సేవలందించారన్నారు. వారి కృషి, అందించిన సేవలు తమ సహచర ఉద్యోగులకు స్ఫూర్తిగా నిలుస్తాయన్నారు. రిటైర్మెంట్





అన్నది జీవితంలో కొత్త అధ్యాయం లాంటిదని, రిటైర్మెంట్ పొందిన వారు వారి కుటుంబ సభ్యులతో సమయం గడుపుతూ, తమ ఆసక్తులకు ప్రాధాన్యం ఇస్తూ ఆరోగ్యంతో, ఆనందంగా గడపాలని ఆయన సూచించారు. వారి మున్ముందు జీవితం ఆయురారోగ్యాలతో ఆనందంగా గడపాలని కోరారు.

# భూభారతి'తో నిర్ణీత గడువు లోపు భూ సమస్యలు పరిష్కారం

- **త్వరలో గ్రామాల్లో రెవెన్యూ సమావేశాలు**
- **రైతులు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదు**
- **వ్యక్తికి ఆధార్ భూమికి భూదార్**
- **జియో కోఆర్డినేషన్ తో భూ పటం, సరైన సరిహద్దులు**
- **కలెక్టర్ క్రాంతి వల్లూరు**




జిన్నారం, గుమ్మడిదల,ఏప్రిల్ 30, సమయంన్యూస్ : నిర్ణీత గడువు లోపు భూ సమస్యల పరిష్కారానికి భూభారతి చట్టం దోహదపడుతుందని కలెక్టర్ క్రాంతి వల్లూరు సూచించారు.భూమి హక్కుల రికార్డులలో ఏవైనా లోటుపాట్లు, తప్పులు ఉంటే వాటిని సవరించుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఈ నూతన ఆర్.ఓ.ఆర్ 2025 చట్టం వెసులుబాటు కల్పిస్తుందని అన్నారు. గుమ్మడిదల, జిన్నారం మండల కేంద్రాలలో భూభారతి చట్టంపై బుధవారం రైతులకు అవగాహన సదస్సులు నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన కలెక్టర్ ఈ కొత్త చట్టం వల్ల రైతులకు, ప్రజలకు చేకూరే ప్రయోజనాలు, చట్టంలో పొందుపర్చిన కీలక అంశాల గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ ధరణి రికార్డులను భూ భారతిలో నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ఎవరికైనా భూముల రికార్డుల విషయంలో తప్పులు ఉంటే, ఈ చట్టం అమలులోకి వచ్చిన ఏడాది కాలం లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అధికారులు గ్రామాలకు వచ్చి అర్జీలు స్వీకరిస్తారని అన్నారు. ఈ అర్జీలను పరిశీలించి నిబంధనలకు అనుగుణంగా తప్పులను సవరిస్తారని, ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే అప్పీలు చేసుకోవచ్చని తెలిపారు. మొదటి అంచెలో ఆర్డీఓ అప్పీలును పరిశీలించి తగు నిర్ణయం తీసుకుంటారని, అయినా సంతృప్తి చెందకపోతే కలెక్టర్ కు అప్పీల్ చేసుకోవచ్చని, ల్యాండ్ ట్రిబ్యునల్ ను కూడా అప్పీలు చేసుకునేందుకు భూభారతి చట్టం అవకాశం కల్పిస్తుందని వివరించారు. అప్పీలు చేసుకున్న సన్న, చిన్నకారు, పేద రైతులకు ఉచిత న్యాయ సహాయం అందిస్తారని అన్నారు. రైతులు భూ సమస్యలపై కార్యాలయాల చుట్టూ తిరిగే అవసరం లేకుండా, నిర్దిష్ట కాల వ్యవధిలో వాటిని పరిష్కరించి, రైతుల భూములపై వారికి హక్కులు ఏర్పరుస్తూ, వారికి పూర్తి భరోసా కల్పించడం జరుగుతుందని అన్నారు. భవిష్యత్తులో ఎలాంటి వివాదాలకు ఆస్కారం లేకుండా పట్టా పాస్ బుక్కులలో సమగ్ర వివరాలతో, హద్దులను పేర్కొంటూ భూమి పటం (మ్యాప్) పొందుపరుస్తారని తెలిపారు. రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేయడానికి ముందు సర్వే మ్యాప్ రూపొందించి పట్టా పాస్ బుక్ కు జత పరుస్తారని అన్నారు. ఆధార్ తరహాలోనే భూముల వివరాలతో కూడిన భూధార్ నెంబర్ కేటాయిస్తారని తెలిపారు. ఈ చట్టంలో ఇంటి స్థలాలకు, ఆబాది, వ్యవసాయేతర భూములకు కూడా హక్కుల రికార్డు ఉంటుందన్నారు. త్వరలో గ్రామాల్లో రెవెన్యూ సమావేశాలు ఏర్పాటు చేయడం జరుగుతున్నదన్నారు. ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ మాధురి, జిల్లా వ్యవసాయ అధికారి శివ ప్రసాద్, పఠాన్ చెర్వు నియోజకవర్గం ప్రత్యేక అధికారి దేవుజా, ఆర్డీఓ రవీంధర్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, తహసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.




## గుమ్మడిదల సర్వే నంబర్ 109 రైతులకు కోటి రూపాయల పరిహారం ఇవ్వాలి

- **జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు కి వినతిపత్రం**
- **బిఆర్ఎస్ రాష్ట్ర నేత చిమ్ముల గోవర్ధన్ రెడ్డి**

గుమ్మడిదల,ఏప్రిల్ 30,సమయం న్యూస్ : గుమ్మడిదల మండలంలోని సర్వే నంబర్ 109 భూముల వివాదంలో నష్టపోయిన రైతులకు కోటి రూపాయల పరిహారం ఇవ్వాలని కోరుతూ బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు నీ కలిసి వినతిపత్రం అందజేశారు. గుమ్మడిదల గ్రామ పరిధిలో ఉన్న సర్వేనెంబర్ 109 లో మొత్తం 152 ఎకరాల భూమి రైతులకు అసైన్మెంట్ భూములుగా ఉన్నాయని, ఆ భూమిని రాష్ట్ర ప్రభుత్వం ఐటి ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు కోసం నోటిఫై చేయడం జరిగిందని అన్నారు. ఈ నిర్ణయానికి రైతులందరూ సానుకూల మద్దతు తెలిపారు. గత ప్రభుత్వం ఈ భూమిని ల్యాండ్ పూలింగ్ విధానంలో తీసుకుంటూ ప్రతి ఎకరాకు 600 గజాల భూమి చొప్పున ఇచ్చే విషయాన్ని ప్రకటించింది. ప్రస్తుత భూముల ధరలు గణనీయంగా పెరగడంతో రైతులకు ప్రస్తుత మార్కెట్ విలువ ప్రకారం న్యాయమైన పరిహారం అందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యుడు కుమార్ గౌడ్, మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి, నాయకులు, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పదవ తరగతి ఫలితాల్లో శ్రీచైతన్య విద్యార్థుల ప్రభంజనం

మందమర్రి, ఏప్రిల్ 30 సమయం న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన పదవ తరగతి ఫలితాల్లో పట్టణానికి చెందిన శ్రీచైతన్య పాఠశాల విద్యార్థులు మంచి మార్కులు సాధించి, పాఠశాల 100 శాతం ఉత్తీర్ణత శాతంతో పదో తరగతి పరీక్ష ఫలితాలలో విజయదుంభి మోగించారని పాఠశాల ప్రిన్సిపల్ ఎం రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన విద్యార్థుల అభినందన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, చైతన్య పాఠశాల విద్యార్థులు మిగిలిన పాఠశాలల విద్యార్థుల కంటే అద్భుత ఫలితాలు సాధిస్తూ, ముందంజలో దుసుకుపోతున్నారని తెలిపారు. ఈ ఏడాది తమ పాఠశాల నుంచి 45 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా, కొండ బత్తుల వినూత్న 585 మార్కులతో మండల మొదటి ర్యాంకు, మంచిర్యాల జిల్లాకి మూడవ ర్యాంకుగా నిలిచిందని, అదేవిధంగా కొండ బత్తుల నిత్య 574, పెద్ది అధిత్రి 572, మహాలక్ష్మి 570 అత్యధిక మార్కులతో ముందున్నారని తెలిపారు. 45 మందితో శత శాతం ఉత్తీర్ణులై, విజయం సాధించారని హర్షం వ్యక్తం చేశారు. పాఠశాలలో క్రమశిక్షణతో కూడిన ఒత్తిడి లేని విద్యా, నిష్ణాత్తులైన ఉపాధ్యాయులతో ప్రణాళిక బద్ధమైన బోధన, చిన్న తరగతుల నుండే నిరంతర సమగ్ర మూల్యాంకనంతో, అధ్యాయనంతో ఇటువంటి అద్భుత




విజయాలు సాధించగలమని తెలిపారు. ఇంతటి విజయానికి తోడ్పడిన తల్లి దండ్రులకు, ఉపాధ్యాయులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వీరిని పాఠశాల యాజమాన్యం డైరెక్టర్ శ్రీవిద్య, చైర్మన్ మల్లంపల్లి శ్రీధర్, ఏజిఎం అరవింద్ రెడ్డి, కోఆర్డినేటర్ నాగరాజు లు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డీన్ రవి, పదవ తరగతి ఇంచార్జ్ రవితేజ, ప్రైమరీ, ప్రీ ప్రైమరీ ఇంచార్జ్ లు నూకల సునీత, తిరుమల, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, వారి తల్లితండ్రులు పాల్గొన్నారు.








## పది ఫలితాల్లో లక్షెట్టిపేట గురుకుల బాలికల పాఠశాల విజయకేతనం

మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 30 సమయం న్యూస్: ప్రభుత్వం విడుదల చేసిన పదవ తరగతి ఫలితాలలో జిల్లాలోని లక్షెట్టిపేట తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల, కళాశాలకు చెందిన విద్యార్థినులు విజయ దుందుభి మోగించారు. ఈ సందర్భంగా విద్యాలయం ప్రిన్సిపల్ కే రమా కళ్యాణి మాట్లాడుతూ, పదవ తరగతిలో 79 మంది బాలికలు పరీక్షకు హాజరుకాగా, 79 మంది ఉత్తీర్ణులై, 100 శాతం ఉత్తీర్ణత శాతం సాధించడం జరిగిందన్నారు. పాఠశాల టాపర్ గా గొల్ల శృతిక 563/600 మార్కులతో మొదటి స్థానంలో నిలువగా, అక్కల సాయి త్రినిత 561 మార్కులతో రెండవ స్థానంలో, ఉప్పు వైష్ణవి 557 మార్కులు, బదావత్ దీపిక 555 మార్కులు, కోకిల తేజస్విని 550 మార్కులు సాధించి, పాఠశాల టాపర్ లుగా నిలిచారని తెలిపారు. అదేవిధంగా 79 మంది బాలికలలో దాదాపు 35 మంది విద్యార్థులకు 500 పైగా మార్కులు సాధించి, పాఠశాల ఘనతను మరోసారి నిలిపినట్టు తెలియజేశారు. ఈ సందర్భంగా అద్భుతమైన ఫలితాలను సాధించిన టాపర్ లను, ఇతర విద్యార్థినులను కళాశాల వైస్ ప్రిన్సిపల్ కే మహేశ్వరరావు, ఉపాధ్యాయులు కే శ్రీలత, హెచ్ శ్రీలత, ఉమాదేవి, సరస్వతి, భాగ్యలక్ష్మి, రజిత, మంజుల రాణి, ప్రవీణ, హేమలత, సుజాత లు అభినందించారు.

## జిల్లాలోభూ భారతి చట్టం సదస్సులు విజయవంతం

- **జిల్లా పాలనాధికారి రాజర్షి షా**

ఆదిలాబాద్ ఏప్రిల్ 30(సమయం న్యూస్) : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ భారతి నూతన ఆర్ఓఆర్ చట్టం 2025 అవగాహన సదస్సులు జిల్లాలోని 21 మండలాల్లో విజయవంతంగా కొనసాగి ఈ రోజు చివరి రోజూ బేల మండలం ఉదయం, జైనథ్ మండలం కేంద్రం లో మధ్యాహ్నం నిర్వహించి విజయవంతంగా ముగిసాయని జిల్లా కలెక్టర్ ఆన్నారు. భూ భారతి చట్టం ద్వారా భూ సమస్యల పరిష్కారం అవుతాయని ఆన్నారు. బుధవారం నిర్వహించిన సదస్సులో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, సదన్స్ సభ్యులు పాయల్ శంకర్, అదనపు కలెక్టర్ శ్యామలాదేవి జ్యోతి ప్రజ్వలన గావించి, జయ జయ హే గీతం తో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం భూ భారతి నూతన ఆర్ఓఆర్ చట్టం 2025 ఎప్రిల్ 14 న ప్రారంభించిందని, ఈ చట్టంలోని అంశాల ద్వారా రైతు భూ



సమస్యలకు పరిష్కారం లభిస్తుందని, ఈ చట్టం పై ప్రతి రైతు అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. రైతులకు మేలు చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం భూదార్ చట్టాన్ని రూపొందించిందని ధరణి, భూ భారతికి మధ్య ఉన్న వ్యత్యాసాలను కలెక్టర్ వివరించారు. గతంలో ఏ చిన్నపొరపాటు దొర్లిన సవరించే అవకాశం లేదన్నారు. ఇప్పుడు అలాంటి ఇబ్బందులు దూరం కానున్నాయని పేర్కొన్నారు. ఏదైనా భూమి రిజిస్ట్రేషన్ చేసినప్పుడు హద్దులతో కూడిన పట్టా పాసుబుక్ తో పాటు ఇస్తారని, తద్వారా హెచ్చుతగ్గుల సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని అన్నారు. అతి త్వరలో పెండింగ్ లేదా సాదా బైనమా దరఖాస్తులకు పరిష్కారం లభిస్తుందని, తప్పుల సవరణకు ఫిర్యాదు అందిన వెంటనే స్థానిక తహశీల్దార్ 30 రోజుల విచారణ చేసి నిర్ణయం తీసుకోవాలని సూచించారు. జూన్ 2 అనంతరం అన్ని మండలాల్లో భూ భారతిని అమలు చేస్తామని అన్నారు. MLA పాయల్ శంకర్ మాట్లాడుతూ జిల్లాలో రెవెన్యూ సమస్యలు అధికంగా ఉన్నాయని, భూ భారతితో సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఆన్నారు. చట్టాల పై ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ధరణి లో రైతులు చాలా కష్టపడ్డారని, అన్ని సమస్యలకు ఈ కొత్త చట్టం లో పరిష్కారం లభిస్తుందని తెలిపారు. మనిషి జీవితంలో అత్యంత అతి ముఖ్యమైనది భూమి అని అన్నారు. అనంతరం జైనథ్ మండల కేంద్రం లో చివరి సదస్సును నిర్వహించి రైతుల సమస్యలకు పరిష్కార మార్గం చూపిస్తూ, భూ దార్ ద్వారా ఆదార్ కార్డ్ లాగే భూ దార్ కార్డు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. గత 14 రోజుల పాటు నిర్వహించిన భూ భారతి చట్టం పై అవగాహన సదస్సులు విజయవంతంగా నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో RDO వినోద్ కుమార్, amc ఛైర్మెన్, తహసిల్దార్, మార్కేట్ ఛైర్మెన్ అశోక్ రెడ్డి, టెంపుల్ ఛైర్మెన్ రూపేష్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి,, రెవెన్యూ సిబ్బంది, రైతులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



## సమాజంలో కుల వ్యవస్థను వ్యతిరేకించి ఆధ్యాత్మికతను ప్రేరేపించిన మహనీయుడు బసవేశ్వరుడు

- **జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 30సమయం న్యూస్:సమాజంలోకుల వ్యవస్థను వ్యతిరేకించి ఆధ్యాత్మికతను ప్రేరేపించిన మహనీయుడు బసవేశ్వరుడు అని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బసవేశ్వరుడి జయంతి వేడుకలకు జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతీ లాల్, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి పురుషోత్తం, జిల్లా అధికారులు, కుల సంఘాల ప్రతినిధులతో కలిసి హాజరై, విశ్వగురు బసవేశ్వరుని చిత్రపటం వద్ద జ్యోతిని వెలిగించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, 12వ




శతాబ్దపు సాధువు, సామాజిక సంస్కర్త, బసవేశ్వరుడు పుట్టినరోజును బసవ జయంతిగా జరుపుకుంటున్నామని, బసవేశ్వరుడు కుల వ్యవస్థను వ్యతిరేకించడమే కాకుండా పనిని ఆరాధించమని, ఏమీ ఆశించకుండా సమాజానికి సేవ చేయాలని తెలపడం జరిగిందని, అనుభవ మంటపం అనే ఆధ్యాత్మిక వేదికను స్థాపించి సమానత్వం, సామాజిక న్యాయం అందరికీ అందేలా కృషి చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కుల సంఘాల ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ పొందిన 13 మంది జిహెచ్ఎంసి ఉద్యోగులకు ఆత్మీయ వీడ్కోలు

హైదరాబాద్, ఏప్రిల్ 30: ప్రతి ఉద్యోగికి తాము అందించిన సేవలతోనే గుర్తింపు లభిస్తుందని అడిషనల్ కమిషనర్ వేణుగోపాల్ అన్నారు. జిహెచ్ఎంసి పరిధిలో వివిధ కేటగిరీల లో పనిచేసిన 13 మంది ఉద్యోగులకు ఉద్యోగ వయోపరిమితి పూర్తయిన నేపథ్యంలో జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో బుధవారం పదవీ విరమణ వీడ్కోలు సభను నిర్వహించి, వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అడిషనల్ కమిషనర్ వేణుగోపాల్ మాట్లాడుతూ... పదవీ విరమణ పొందుతున్న ఉద్యోగులందరూ తమ ఉద్యోగ జీవితంలో ఎంతో నిబద్ధత, అంకితభావంతో సేవలందించారన్నారు. వారి కృషి, అందించిన సేవలు తమ సహచర ఉద్యోగులకు స్ఫూర్తిగా నిలుస్తాయన్నారు. రిటైర్మెంట్ అన్నది జీవితంలో కొత్త అధ్యాయం లాంటిదని, రిటైర్మెంట్ పొందిన వారు వారి కుటుంబ సభ్యులతో సమయం గడుపుతూ, తమ ఆసక్తులకు ప్రాధాన్యం ఇస్తూ ఆరోగ్యంతో, ఆనందంగా గడపాలని ఆయన సూచించారు. వారి ముస్ముందు జీవితం ఆయురారోగ్యాలతో ఆనందంగా గడపాలని కోరారు.

- **పదవీ విరమణ పొందిన వారి వివరాలు:**

వినయ్ కపూర్, జాయింట్ కమిషనర్ (లీగల్), పి.ప్రకాశం ఈఈ ఇంజనీరింగ్ విభాగం, బి.నర్సింగ్ రావు, ఏసిపి (టౌన్ ప్లానింగ్ విభాగం), వి.మాధురి, ఏ.ఎం.సి (లైసెన్స్ విభాగం), కె.వెంకట్ రెడ్డి, గేమ్స్ ఇన్ స్పెక్టర్ (స్పోర్ట్స్), ఇంజనీరింగ్




విభాగంలో ఎం.డి అహ్మద్ మాన్ మజ్దూర్, ప్రకాష్, ఆఫీస్ సబార్డినేట్, హెల్త్ విభాగంలో పి.వెంకటయ్య, శానిటరీ జవాన్, కె. రాజు, కామాటి, పి.గజేందర్ బాబు, పి.హెచ్ వర్కర్, కామాటన్ లు పద్మ, యాదమ్మ, కె. వెంకటేశ్వర్ కామాటి, ట్యాక్స్ విభాగం. ఈ కార్యక్రమంలో జాయింట్ కమిషనర్ మహేష్ కులకర్ణి, ఏ.ఎం.సి లు జీవన్ కుమార్, శారద, సహ ఉద్యోగులు, పదవీ విరమణ పొందిన ఉద్యోగుల కుటుంబ సభ్యులు, బంధు మిత్రులు, తదితరులు పాల్గొన్నారు.





## పది ఫలితాలలో ప్రభుత్వ ఆదర్శ పాఠశాల విద్యార్థుల సత్తా

మందమర్రి, ఏప్రిల్ 30 సమయం న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం బుధవారం ప్రకటించిన పదవ తరగతి ఫలితాల్లో పట్టణంలోని ప్రభుత్వ ఆదర్శ (మోడల్) పాఠశాల విద్యార్థులు మరోసారి మంచి ఫలితాలు సాధించి, సత్తా చాటారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ సారా తస్నీమ్ మాట్లాడుతూ, పాఠశాల నుండి పదవ తరగతిలో 95 శాతంతో మంచి ఫలితాలు సాధించామని తెలిపారు. పదవ తరగతిలో 566 మార్కులతో చెల్పూరి సిరి మొదటి స్థానం సాధించగా, 559 మార్కులతో తాండ్ర అక్షర దీపిక, కుడిదల అశ్విక్ తేజ లు రెండవ స్థానం సాధించారన్నారు. అదే విధంగా 34 మంది విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించడం గర్వకారణమని తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తీర్ణులైన విద్యార్థిని, విద్యార్థులకు పాఠశాల ప్రిన్సిపాల్ సారా తస్నీమ్, ఉపాధ్యాయులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలుపుతూ, అభినందించారు. ఇంతకన్నా మెరుగైన ఫలితాలు సాధించడం కోసం ఇంకా కృషి చేస్తామని తెలిపారు.

## కృష్ణవేణి రాఘవేంద్ర ఉన్నత పాఠశాలపై చర్యలు తీసుకోవాలి

మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 30 సమయం న్యూస్: ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న జిల్లాలోని లక్షెట్టిపేట లోని కృష్ణవేణి రాఘవేంద్ర ఉన్నత పాఠశాలపై వెంటనే చర్యలు తీసుకుని, పాఠశాలను రద్దు చేసి, పాఠశాల యాజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని తెలంగాణ విద్యార్థి జన సమితి జిల్లా అధ్యక్షుడు బచ్చలి ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా లక్షెట్టిపేట లోని కృష్ణవేణి ఉన్నత పాఠశాల పేరు మీద కృష్ణవేణి రాఘవేంద్ర ఉన్నత పాఠశాల నడిపిస్తూ, ముందస్తు అడ్మిషన్లు చేపడుతున్నారని ఆరోపించారు. అదేవిధంగా ఆ పాఠశాల భవనం ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా జిఓ నెంబర్ 1 ప్రకారం కనీస సౌకర్యాలు అనుమతులు ఫైర్, మైదానం, గ్రిల్స్ లేకుండా నిర్వహిస్తున్నారని, పాఠ



శాలలో ముందస్తు తరగతులు నిర్వహిస్తూ, పుస్తకాలు, స్టేషనరీ అమ్ముతూ, పాఠశాలను సూపర్ మార్కెట్ లాగా తయారు చేసి, విద్యను వ్యాపారం చేస్తున్నారన్నారు. ఆ పాఠశాల సిబ్బందిని మండుటెండలో ఇంటింటికి తిప్పుతూ, విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు మాయ మాటలు చెబుతూ, ప్రచారం చేస్తూ, ముందస్తు అడ్మిషన్లు చేపడుతున్నారన్నారు. విద్యార్థుల బంగారు భవిష్యత్తుని దృష్టిలో పెట్టుకొని, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ నిర్వహిస్తున్న ఆ పాఠశాల పై విచారణ జరిపి, చర్యలు తీసుకొని, సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.



## పదో తరగతి ఫలితాల్లో శ్రీ రాగా ప్రభంజనం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 30(సమయం న్యూస్): కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని మేధర బస్తిలో ఉన్న శ్రీ రాగా స్కూల్ విద్యార్థులు పదో తరగతి ఫలితాల్లో ప్రభంజనం సృష్టించారు. 35 మంది పరీక్షలు వ్రాయగా 35 విద్యార్థులు పాస్ అయ్యారు. వీరిలో స్కూల్ టాపరుగా జాహ్నవి 553మార్కులతో, నీరజ్ 526 మార్కులు, శివ శంకర్ 526మార్కులు, రమ 505 మార్కులు, రషీద 502 మార్కులతో ప్రభంజనం సృష్టించారు. 100 శాతం ఉత్తీర్ణత సాధించినందుకు విద్యార్థులను ఉపాధ్యాయులను తదితరులను పాఠశాల కరస్పాండెంట్ మళ్ళారపు వర ప్రసాద్ స్కూల్ డైరెక్టర్ కవితలు అభినందించారు.

## ప్రభుత్వ నూతన ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావుకు సింగరేణి సీఎండీ బలరామ్ శుభాకాంక్షలు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 30(సమయం న్యూస్):రాష్ట్ర ప్రభుత్వ నూతన ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన కె.రామకృష్ణారావును సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ బుధవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి సంస్థ తరపున శుభాకాంక్షలు తెలియజేశారు. కె.రామకృష్ణారావు ఆర్థిక శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీగా ఉంటూ సింగరేణి సంస్థ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లు ఒకరిగా సంస్థ అభివృద్ధికి ఎంతగానో



సహకరించారని తెలుపుతూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా సంస్థ అభివృద్ధికి తోడ్పాటును అందించవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

# యాసంగి ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి

* **రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 30 సమయం న్యూస్: యాసంగి ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. బుధవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ డిఎస్ చౌహాన్ తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, అధికారులతో యాసంగి ధాన్యం కొనుగోలు, మిల్లులు, గోదాములకు తరలింపు, కొనుగోలు కేంద్రాల్లో సౌకర్యాలు, అకాల వర్షాలు, ఎండ తీవ్రత దృష్ట్యా తీసుకోవలసిన జాగ్రత్తలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర



నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి మాట్లాడుతూ, యాసంగి 2024 25 వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని, ఇందు కొరకు ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా త్రాగునీరు, నీడ, ఓఆర్ఎస్, గోనె సంచులు, టార్పాలిన్లు ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాలని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ట్యాగింగ్ చేయబడిన మిల్లులకు వెంటనే తరలించాలని, అకాల వర్షాలు, వడగాలులపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, సిఎంఆర్ డిఫాల్టర్ రైస్ మిల్లులపై చర్యలకు ఉపక్రమించాలని తెలిపారు. జిల్లాలోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రైతు సంక్షేమం లో భాగంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడం జరిగిందని, కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్లు, గోనె సంచులు అవసరం మేరకు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. కొనుగోలు కేంద్రంలో రైతుల సౌకర్యార్థం త్రాగునీరు, ఓఆర్ఎస్, అవసరమైన మందులు అందుబాటులో ఉంచడం జరిగిందని తెలిపారు. అకాల వర్షాలు, వడగాలుల పట్ల తగు చర్యలు తీసుకుంటున్నామని, బ్యాంకు గ్యారంటీ సమర్పించిన మిల్లులకు ధాన్యం పంపించడం జరుగుతుందని తెలిపారు. గత సీజన్ సిఎంఆర్ బియ్యం అందించని మిల్లులపై సమీక్షిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారులకు శ్రీకాంత చారి మెమోరియల్ అవార్డు

రాయపోల్ . ఏప్రిల్ 30 : తెలంగాణ స్వరాష్ట్ర సాధనలో ముఖ్య భూమిక పోషించి పోరాడిన ఉద్యమకారులకు, వివిధ రంగాలలో ప్రజలకు నిస్వార్థంగా సేవలందించిన సామాజిక కార్యకర్తలకు శ్రీకాంతా చారీ మెమోరియల్ అవార్డులు అందజేయడం జరిగిందని ఎమ్మెల్సీ మధుసూదన చారి, శ్రీకాంత్ చారి మాతృమూర్తి శంకరమ్మ, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, విశ్వకర్మ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మదన్మోహన్, ఓయూ జేఏసీ చైర్మన్ దరువు అంజన్న అన్నారు. బుధవారం పెద్దబావి మల్లారెడ్డి ఫంక్షన్ హాల్, బడంగ్ పేట్, బాలాపూర్ హైదరాబాద్ లో శ్రీకాంత్ చారి మెమోరియల్ అవార్డులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ విముక్తి గురించి చేసిన పోరాట పటిమను గుర్తించి ఎంతో మంది ఉద్యమకారులు ఎన్నో త్యాగాలు చేశారని వారి త్యాగాలు వెలకట్టలేమని భావించి తెలంగాణ మలిదశ ఉద్యమంలో అసువులు బాసిన తొలి అమరవీరుడు శ్రీకాంత్ చారి మెమోరియల్ అవార్డును తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ వారి సౌజన్యంతో నింగి నేల మేము సైతం సంస్థ వారు తెలంగాణ ఉద్యమకారులకు, వివిధ రంగాలలో సేవలు అదించిన సామాజిక ఉద్యమకారులకు అందజేయడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రం సిద్ధించి 11 సంవత్సరాలు గడిచిన అమరవీరులకు, నిజమైన ఉద్యమకారులకు గుర్తింపు లేదన్నారు. త్యాగాల పునాదుల మీద ఏర్పడిన రాష్ట్రంలో ఎంతో మంది నాయకులు అధికారంలోకి వచ్చి పదవులు అనుభవిస్తున్నారు. శ్రీకాంతా చారి మాతృమూర్తి శంకరమ్మకు ఎన్నో హామీలను ఇచ్చి




తీవ్ర అన్యాయం చేశారన్నారు. అవార్డుల ప్రధానోత్సవంలో భాగంగా ఎస్ ఆర్ ఫౌండేషన్ అధ్యక్షురాలు, సామాజిక ప్రజా సేవకురాలు మహమ్మద్ సుల్తాన ఉమర్ కు. మల్లీ దశ ఉద్యమంలో తెలంగాణ రాష్ట్ర స్థాయి కోసం పోరాడిన సర్వ్ గారి యాదవ రెడ్డి. ఇప్ప దయాకర్. శ్రీకాంతాచారి మెమోరియల్ అవార్డును అందజేశారు. తెలంగాణ ఉద్యమకారులకు వివిధ రంగాలలో సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్న సామాజిక కార్యకర్తలకు నింగి నేల మేము సైతం సంస్థ వారు అందజేసిన శ్రీకాంత్ చారి మెమోరియల్ అవార్డు మరింత బాధ్యతను పెంచిందన్నారు. ఈ అవార్డును అందజేసిన నింగి నేల మేము సైతం సంస్థ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నింగి నేల మేము సైతం ప్రతినిధులు కుందరం గణేష్ చారి, కృష్ణమ చారి, విష్ణుకిశోర్, వెంకట చారి, కానిస్టేబుల్ శ్రీనివాస్, కళాకారులు బాలు, హనుమంత్ తదితరులు పాల్గొన్నారు.

# 100 శాతం ఉత్తీర్ణత సాధించిన 10వ తరగతి విద్యార్థులు

* **100కు 100% ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు.**
* **582 మార్కులతో రాథోడ్ పరుశురాం ప్రథమ స్థానం సాధించాడు.**
* **580 మార్కులతో ద్వితీయ స్థానం సాధించిన ఆలూరి భాగ్యశ్రీ.**

కంగ్టి, 30ఏప్రిల్, (సమయం న్యూస్) : మండల పరిధిలోని పదవ తరగతి పరీక్షలు వ్రాసిన విద్యార్థిని విద్యార్థులందరూ ఉత్తీర్ణులయ్యారని



ఎంఈఓ రహీమొద్దీన్ తెలిపారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ 582 మార్కులతో రాథోడ్ పరశురామ్, మండల్ ప్రథమ స్థానాన్ని సాధించారు. లిటిల్ స్టార్ పాఠశాల



విద్యార్థినిలు 580 మార్కులతో ఆలూరే భాగ్యశ్రీ, మండల ద్వితీయ స్థానాన్ని సాధించారు. తడ్కల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి 107, మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 107, ఉత్తీర్ణులయ్యారని అన్నారు. తడ్కల్ ఉర్దూ మీడియం పాఠశాల నుంచి పదవ తరగతి పరీక్షలు రాసిన విద్యార్థులందరూ ఉత్తీర్ణులయ్యారని అన్నారు. కంగ్టి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి పరీక్షలు వ్రాసిన విద్యార్థిని విద్యార్థులు అందరూ ఉత్తీర్ణులయ్యారు. కంగ్టి మండల పరిధిలోని పదవ తరగతి పరీక్షలకు హాజరైన విద్యార్థినీ విద్యార్థులు అందరూ 100 కు 100% ఉత్తీర్ణత సాధించడం జరిగిందని ఎంఈఓ రహీమొద్దీన్ తెలిపారు.

# పది పరీక్షలో వికసించిన ఇందూరు కుసుమాలు



T. SANJANA 588/600



M AISHWARYA 582/600



J SANJANA 572/600



D. SHIVA KEERTHANA 571/600



B THARUN NAYAK 567/600

బోధన్ పట్టణం, ఏప్రిల్ 30, సమయం న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మార్చ్ నెలలో నిర్వహించిన పదవ తరగతి పరీక్షల ఫలితాలను బుధవారం రోజున వెల్లడించడం జరిగింది అందులో భాగంగా బోధన్ పట్టణంలోని ఇందూర్ హైస్కూల్ పదవ తరగతి విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి బోధన్ పట్టణానికే కాక రాష్ట్రస్థాయిలో ఇందూరు కుసుమాలుగా నిలిచారు. పి.సంజన 588/600 రాష్ట్రస్థాయిలో ఉత్తమ మార్కులను సాధించడం జరిగింది. ఎం.ఐశ్వర్య 582, జే.సంజన 572, కీర్తన 567 మార్కులను సాధించారు. 550 మార్కులకు పైగా 21 విద్యార్థులు సాధించగా 500 మార్కులకు పైగా 120 మంది విద్యార్థులు సాధించడం జరిగిందని పాఠశాల యాజమాన్య నిర్వాహకులు, ట్రస్మా జిల్లా అధ్యక్షులు కొడాలి కిషోర్ తెలిపారు. అదేవిధంగా సబ్జెక్టుల వారీగా చూస్తే తెలుగులో 51 మంది విద్యార్థులు 10 గ్రేడ్ మార్కులను పొందగా హిందీలో 100 ఇంగ్లీష్ లో 69 గణితంలో 53 సైన్స్ లో 55 సాంఘిక శాస్త్రంలో 75 విద్యార్థులు ఏ వన్ గ్రేడ్లను పొందడం జరిగిందని అన్నారు. ఇందూరు జిల్లాకు ఇందూరు కుసుమం టి.సంజన 588 అత్యుత్తమ మార్కులను సాధించి తమ పాఠశాల పేరును రాష్ట్ర స్థాయి లో నిలపడం ప్రశంసనీయమని, అత్యధిక మంది విద్యార్థులు 550 మార్కులకు పైగా సాధించడం అభినందనీయమని, విద్యలో బోధన్ పట్టణం సరస్వతి నిలయమని, అందుకు తగ్గట్టుగా తమ విద్యార్థులు సాధించిన ఉత్తమ ఫలితాలు మరింత వన్నె తెచ్చే విధంగా మా పాఠశాల విద్యార్థులు నిలవడం గర్వకారణంగా ఉందని అన్నారు. మా సంస్థ ద్వారా ఇంతటి మంచి ఉత్తమ ఫలితాలు సాధించడానికి కృషిచేసిన మా ఉపాధ్యాయ బృందానికి, ఉపాధ్యాయేతర బృందానికి, మమ్మల్ని నమ్మి విద్యార్థులను పంపిన తల్లి దండ్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ, ఉత్తమ ఫలితాలు సాధించిన ఇందూరు కుసుమాలైన విద్యార్థులకు శుభాభివందనాలు తెలియజేశారు.

## ఆన్లైన్ లావాదేవీల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

* **కలెక్టరేట్ కార్యాలయ బ్రాంచ్ ఎస్బిఐ మేనేజర్ లక్ష్మీకాంతరెడ్డి**

మెదక్ ఏప్రిల్ 30( సమయం న్యూస్) : బ్యాంకు అకౌంట్ నెంబరు. ఓటిపిలు, ఆన్లైన్ లింకులపై జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో కళాకారులతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్బిఐ మేనేజర్ మాట్లాడుతూ బ్యాంక్ అకౌంట్ నెంబరు మరియు ఓటిపిలు, ఆన్లైన్లో వచ్చే లింకులను ఎట్టి పరిస్థితుల్లో తాకరాదని వాటిపట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు ప్రతి గ్రామంలో ఎస్బిఐ చైతన్య రథం మరియు కళాకారుల ద్వారా ప్రజలను చైతన్య పరిచయటానికి అవగాహన కార్యక్రమం మొదలు పెట్టమని అన్నారు.



# పది పరీక్షలో ప్రజ్ఞ చాటిన ప్రజ్ఞ శ్రీ హై స్కూల్







సాలూరు మండలం, ఏప్రిల్ 30, సమయం న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మార్చి నెలలో నిర్వహించిన పదవ తరగతి పరీక్షల ఫలితాలను బుధవారం జరిగిన రోజున వెల్లడించడం జరిగింది. అందులో భాగంగా నిజామాబాద్ జిల్లా సాలూరు మండల కేంద్రంలోని ప్రజ్ఞ శ్రీ హై స్కూల్ పదవ తరగతి ఫలితాలలో విద్యార్థులు ఉ త్తమ ప్రతిభ కనబరిచి ప్రజ్ఞవంతులుగా నిలిచారు. 81 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 81 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారనీ పాఠశాల కరస్పాండెంట్ లతా రాజు తెలిపారు. 100% ఉత్తీర్ణత సాధించారు. 550 లకు పైగా మార్కులను 12 మంది విద్యార్థులు 500 కు పైగా మార్పులను సాధించిన వారు 33 మంది విద్యార్థులని తెలిపారు. 76 మంది విద్యార్థులు మొదటి తరగతి గా, ఐదు మంది విద్యార్థులు రెండవ తరగతి గా ఉత్తీర్ణులయ్యారని తెలిపారు. మొత్తం మార్కులు 600 కు గాను డి.చరణ్ తేజ్ 582, ఎల్.బస్వ ప్రసాద్ 570, ఎం.వైష్ణవి 569, ఎస్.మధురిమ 566, ఎస్. దుర్గా 560, ఎం.బిందు శ్రీ 557, సిహెచ్. శైలజ 555, ఎం.శ్రేయస్ 55, వి.సౌజన్య 554 సిహెచ్.స్వేత 552, కే.చైతన్య 552, ఎం.కపిల్దార్ 500 మార్కును సాధించడం జరిగిందని అన్నారు. తమ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరచుటలో పాత్రులైన తమ పాఠశాల ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర బృందానికి, మమ్మల్ని ఆదరించిన తల్లిదండ్రులకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇంతటి ఫలితాలను సాధించిన తమ విద్యార్థులకు శుభాభివందనాలు తెలియజేశారు. రానున్న రోజుల్లో మరిన్ని ఉత్తమ ఫలితాలు సాధించే దిశగా ముందడుగు వేస్తామని తెలిపారు.


## మాతా శిశు ఆసుపత్రికి ఆర్ఓ వాటర్ ప్లాంట్

* **సదుపాయాన్ని కల్పించిన సింగరేణి సంస్థకు సూపర్డెంట్ అభినందనలు**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 30(సమయం న్యూస్): త్రీ ఇంక్లైన్ పరిధిలో ఉన్న మాతా శిశు ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ కాలేజ్ సూపర్డెంట్ రాధ మోహన్ విజ్ఞప్తి మేరకు మాతా శిశు ప్రభుత్వ ఆసుపత్రి నందు సహాయకులకు రోగులకు మంచినీటి సదుపాయాన్ని అందించేందుకు నిమిత్తం సింగరేణి కొత్తగూడెం ఏరియా ఆధ్వర్యంలో ఆర్ఓ ప్లాంట్ ను నిర్మించడం జరిగింది. దాదాపు లక్ష రూపాయల వేయంతో రామవరం ఏరియాలోని పంజాబ్ గడ్డ నుండి సింగరేణి నూతన త్రాగునీటి పైప్ లైన్ ఏర్పాటు చేసినట్లుగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజు బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. త్రాగునీటి పైప్ లైన్ పనులను త్వరితగతిన పూర్తిచేసిన ఎజిఎం (సివిల్) సిహెచ్.రామకృష్ణ వారి బృందాన్ని అభినందించడం జరిగింది.

# పది పరీక్షల ఫలితాలలో చెరగని మార్క్ ను సాధించిన మాతృశ్రీ




బోధన్ పట్టణం, ఏప్రిల్ 30, సమయం న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మార్చి నెలలో నిర్వహించిన పదవ తరగతి పరీక్షల ఫలితాలను బుధవారం రోజున విడుదల చేశారు. అందులో భాగంగా నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని మాతృశ్రీ హై స్కూల్ విద్యార్థులు ఉత్తమ మార్కులను సాధించడంలో చెరగని మార్క్ ను సృష్టించారు. 600 మార్కులకు గాను బి.రితిక 585, జే.సాత్విక్ 584, ఎం.శ్రావ్య 581, ఈ.మేధశ్రీ 579, గణేష్ కుమార్ 577, అంజు శ్రీ 577, దానియా రకిబ్ 576, జరీన్ ఫాతిమా 572, సాహితీ 568, శ్రేష్ఠ 567, గాయత్రి 566 మార్కులను సాధించడం జరిగిందని పాఠశాల కరస్పాండెంట్ శ్రీగిరి దిగంబరావ్, డైరెక్టర్ శ్రీగిరి జయశ్రీ తెలిపారు. 560 పైగా మార్పులను 16 మంది విద్యార్థులు, 550 పైగా మార్పులను 22 మంది విద్యార్థులు, 500 కు పైగా మార్కులను 84 మంది విద్యార్థులు సాధించడం జరిగిందని అన్నారు. సరస్వతి నిలయానికి ప్రత్యేక గా నిలిచిన బోధన్ పట్టణానికి మరింత వన్నె తెచ్చే విధంగా మాతృశ్రీ విద్యార్థులు మంచి ఫలితాలను ఇవ్వడం గర్వకారణంగా ఉందని అన్నారు. ఇంతటి ఘన విజయానికి కారకులైన తమ పాఠశాల విద్యార్థులకు ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర బృందానికి, తమపై నమ్మకం ఉంచి సహకరించిన తల్లిదండ్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. విద్యార్థులకు శుభాభివందనాలు తెలియజేశారు రానున్న రోజుల్లో మరిన్ని ఉత్తమ ఫలితాలు సాధించే దిశగా ముందడుగు వేస్తామని తెలిపారు.




## టెన్త్ ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో సత్తా చాటిన హైమావతి పాఠశాల విద్యార్థులు

ఆంబర్ పేట, ఏప్రిల్, 30(సమయం న్యూస్) : అంబర్ పేట డివిజన్ పరిధిలో ప్రేమనగర్ లో హైమావతి పాఠశాల విద్యార్థులు పదో తరగతి ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కే. నిరంజన్ మాట్లాడుతూ ప్రతిసారి లాగే ఈ సంవత్సరం 10వ తరగతి ఫలితాల్లో విద్యార్థులు రాష్ట్రస్థాయిలో పోటీపడి మంచి ఫలితాలు సాధించారాన్నారు. విద్యార్థుల వివరాలు యు. అమృత 592/600, జి సుందరుడు 581/600 యు అఖిల్ కుమార్ 560/600 ఏ. శ్రీహరి, కే. మధు, వై. కార్తీక్ 559/600, వి. శ్రీ నికిత 556/600 ర్యాంకులు సాధించారు.

# చిన్నారిని అభినందించిన ఎమ్మెల్యే



రాష్ట్రవ్యాప్తంగా కూచిపూడి నాట్య ప్రదర్శనలిస్తూ, ఎన్నో అవార్డులను సొంతం చేసుకున్న పాలకొండకు చెందిన చిన్నారి కొండదాడి ఐతిహ్యను స్థానిక ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ అభినందించారు. 2023వ సంవత్సరంలో హైదరాబాదులో గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన నాట్య ప్రదర్శనలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన ఐతిహ్యను గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ వారు సత్కరించారు. ప్రపంచ నృత్య దినోత్సవం సందర్భంగా మంగళవారం ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ చిన్నారి ఐతిహ్యకు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ వారు ఇచ్చిన సర్టిఫికెట్ మరియు మెడల్ ను అందజేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా మరిన్ని నాట్య ప్రదర్శనలు ఇచ్చి మంచి పేరు తీసుకురావాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తూర్పు కాపు కార్పొరేషన్ డైరెక్టర్ గర్భాన సత్తిబాబు, ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు పిసిని చంద్రమోహన్, రాజాం ఏఎంసీ చైర్మన్ పోగిరి సురేష్ పాల్గొన్నారు.



## బాన్సువాడ గ్రామీణ మండలం ఇబ్రహీంపేట్ గ్రామంలో అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ

బాన్సువాడ ఏప్రిల్ 30 (సమయం న్యూస్) : బాన్సువాడ గ్రామీణ మండలం ఇబ్రహీంపేట్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహాన్ని ఆవిష్కరించి పూలమాలలు వేసి నివాళులర్పించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ పోచారం శ్రీనివాసరెడ్డి గారు ఈ కార్యక్రమంలో బాన్సువాడ పట్టణ మరియు మండల ప్రజాప్రతినిధులు,నాయకులు పాల్గొన్నారు.




మంగళగిరిలో జనసేన పార్టీ నిర్వహించిన పహల్గాం అమరులకు నివాళి కార్యక్రమంలో పాల్గొన్న పార్టీ అధ్యక్షులు,ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు,పాలకొండ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ నిమ్మక జయకృష్ణ గారు.



## మిల్లర్లు లోడింగ్, అన్లోడింగ్ విషయంలో ప్రభుత్వ నిబంధనలు పాటించాలి

* **జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు**

సంగారెడ్డి ఏప్రిల్ 30(సమయం న్యూస్) : బుధవారం జిన్నారం మండల కేంద్రంలోని జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ/ సెర్ఫ్, ఐ కె పి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంను జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ... కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే రైస్ మిల్లులకు తరలించాలన్నారు. గన్ని సంచుల కొరత, హమాలీల కొరత లేకుండా చూడాలని, ధాన్యం కొనుగోళ్లను సజావుగా నిర్వహించాలని, మిల్లర్లు లోడింగ్ అన్లోడింగ్ విషయంలో ప్రభుత్వ నిబంధనలు పాటించాలని కలెక్టర్ క్రాంతి వల్లూరు అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా కేంద్రంలో రైతులు ఆరబోసిన ధాన్యం తేమ శాతాన్ని, ధాన్యం కొనుగోళ్ల రిజిస్టర్లలో ఓపీఎంఎస్ లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలన్నారు. రైతులు కేంద్రంలో ఆరబోసిన ధాన్యం తేమ శాతాన్ని ప్రతిరోజూ పరిశీలించి, సకాలంలో ధాన్యాన్ని మిల్లులకు తరలించలన్నారు. రైతులు ఆరబోసిన ధాన్యం కుప్పల గురించి పలు వివరాలను కేంద్ర నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోళ్లలో రైతులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తప్పవని కేంద్ర నిర్వాహకులను హెచ్చరించారు.


# మహాత్మ శ్రీ బసవేశ్వర చూపిన మార్గంలో నడవాలి

* **సమాజం మీద అవగాహన కల్పించిన మొదటి గురువు శ్రీ బసవేశ్వర**
* **రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**

హైదరాబాద్ ఏప్రిల్30(సమయం న్యూస్) : సమాజంలో ఉన్న అనేక మూఢాచారాలను పారద్రోలి కులమత రహిత సమాజాన్ని నిర్మించడానికి కృషిచేసిన ప్రముఖ సంఘ సంస్కర్త శ్రీ బసవేశ్వర అని రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. బుధవార మహాత్మా శ్రీ బసవేశ్వర 892 వ జయంతి సందర్భంగా ట్యాంక్ బండ్ వద్ద శ్రీ బసవేశ్వర విగ్రహానికి జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ షెట్కర్ గారితో కలసి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సమాజంలో సమాజం మీద అవగాహన కల్పించిన మొదటి గురువు బసవేశ్వరుడు అని, బసవేశ్వరుడు జగత్ గురువుగా వారు చూపిన మార్గంలో నడుస్తూ సర్వేజనా సుఖినోభవంతు అందరూ బాగుండాలని, అందరూ పరస్పరం గౌరవించుకుంటూ వారు ఇచ్చిన శాంతి సందేశం పాటించినట్లయితే ఎక్కడ ఉద్రిక్త వాతావరణలు ఉండదని అన్నారు. బసవేశ్వరుడి చరిత్ర తెలుసుకునే విధంగా ఉండాలని ఆకాంక్షిస్తూ బసవేశ్వరుడి జీవిత చరిత్ర ఈ తరానికి తెలవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ షెట్కర్,బిసి సంక్షేమ శాఖ ఎం చంద్రశేఖర్, ఉప సంచాలకులు జి ఆశన్న, లింగాయతుల సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు




# ప్లేఆఫ్స్‌నకు ఏ జట్టు ఎంతెంత దూరం?



ఐపీఎల్ 2025 సీజన్‌లో భాగంగా మంగళవారం కోల్‌కతా నైట్ రైడర్స్, ఢిల్లీ క్యాపిటల్స్‌కు మధ్య మ్యాచ్ జరిగింది. ఈ ఉత్కంఠ పోరులో కోల్‌కతా నైట్ రైడర్స్ 14 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్ ఫలితంతో ప్లేఆఫ్స్ సమీకరణాలు ఆసక్తికరంగా మారాయి. ఇక టీమ్‌ల వారీగా వాటి అవకాశాలను పరిశీలిస్తే..

**ప్రస్తుతానికి టాప్ 1గా ఆర్సీబీ**

పాయింట్ల పట్టికలో ఆర్సీబీ ప్రస్తుతానికి మొదటిస్థానంలో ఉంది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఖాతాలో ఇప్పటికే 14 పాయింట్లు ఉన్నాయి. ఇప్పటివరకు 10 మ్యాచ్‌లు ఆడిన ఆర్సీబీ 7 మ్యాచుల్లో విజయం సాధించింది. ఇంకా మిగిలిఉన్న నాలుగు మ్యాచుల్లో రజత్ పటీదార్ సేన కేవలం రెండు మ్యాచ్‌లు గెలిస్తే చాలు టాప్ 4లో నిలుస్తుంది. తద్వారా ప్లేఆఫ్స్ బెర్త్ ఖాయం చేసుకుంటుంది

*** ముంబయి ఇండియన్స్ ఇదే జోరు కొనసాగిస్తే..**

ముంబయి ఇండియన్స్ జట్టు తాను ఆడిన 10 మ్యాచుల్లో 6 విజయాలు సాధించింది. 12 పాయింట్లతో పట్టికలో రెండో స్థానంలో కొనసాగుతోంది. హార్దిక్ పాండ్య సారథ్యంలో జట్టు వరుసగా అయిదు మ్యాచుల్లో విజయకేతనం ఎగురవేసింది. మిగిలిన నాలుగు మ్యాచుల్లో 3 విజయాలు సాధిస్తే టాప్ 4లో నిలుస్తుంది. రెండు విజయాలతోనూ ప్లేఆఫ్స్‌కు వెళ్లే అవకాశాలు ముంబయి ముంగిట ఉన్నాయి.

*** గుజరాత్ టైటాన్స్‌కు పెద్ద కష్టమేం కాదు!**

గుజరాత్ టైటాన్స్ ఇప్పటివరకు ఆడిన 9మ్యాచుల్లో 6 విజయాలు సాధించింది. 12 పాయింట్లతో ప్రస్తుతానికి పట్టికలో మూడో స్థానంలో ఉంది. ఈ టీమ్ ఇంకా 5 మ్యాచులు ఆడాల్సిఉంది. శుభ్‌మన్ గిల్ నాయకత్వంలో జట్టు కనీసం రెండు మ్యాచుల్లో విజయం సాధించినా ప్లేఆఫ్స్‌నకు అవకాశాలుంటాయి. మూడు మ్యాచుల్లో విజయం సాధిస్తే మాత్రం నేరుగా టాప్ 4లోకి దూసుకుపోతుంది.

*** ఢిల్లీ క్యాపిటల్స్ పరాజయాల పరంపర ఆగితేనే..**

ఇప్పటివరకు 10 మ్యాచ్‌లు ఆడిన ఢిల్లీ క్యాపిటల్స్ 6 మ్యాచుల్లో విజయం సాధించింది. కానీ గత 6 మ్యాచుల్లో వరుసగా నాలుగు మ్యాచుల్లో ఓటమి పాలైంది. అయినప్పటికీ అక్షర్‌పటేల్ సారథ్యంలోని ఢిల్లీ జట్టు పాయింట్ల పట్టికలో నాలుగో స్థానంలో ఉంది. వీరికి మరో నాలుగు మ్యాచులు ఉన్నాయి.



## రహానే కోలుకోవడానికి రెండు మూడు రోజులు పట్టొచ్చు : అనుకుల్ రాయ్

ఐపీఎల్ 2025 సీజన్‌లో భాగంగా మంగళవారం ఢిల్లీ క్యాపిటల్స్‌తో కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టు తలపడింది. ఈ పోరులో ఢిల్లీ క్యాపిటల్స్ 14 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. అయితే ఈ మ్యాచ్ సందర్భంగా కోల్‌కతా కెప్టెన్ అజింక్య రహానే గాయపడ్డాడు. చివరి తొమ్మిది ఓవర్లలో జట్టును సునీల్ నరైన్ ముందుండి నడిపించాడు. షార్ట్ కవర్‌లో ఫీల్డింగ్ చేస్తున్న క్రమంలో రహానే చేతికి గాయమైంది. ఢిల్లీ క్యాపిటల్స్ ఓపెనర్ డుప్లెసిస్ గట్టిగా కొట్టిన బంతి అజింక్య రహానే చేతిని తాకింది. దీంతో అతడు మైదానాన్ని వీడాల్సి వచ్చింది. ఆట ముగిసేంత వరకు తిరిగి అతడు గ్రౌండ్‌లోకి రాలేదు. చేతికి కట్టుతో కనిపించాడు. 'అది మరీ అంత తీవ్రమైన గాయం కాదు. ఓ రెండు మూడు రోజుల్లో రహానే కోలుకునే అవకాశం ఉంది. అతడికి కొన్ని కుట్లు పడ్డాయి. డాక్టర్లు పరిస్థితిని అంచనా వేసి మరింత స్పష్టత ఇస్తారు. కానీ ప్రస్తుతానికైతే అతడు బాగానే ఉన్నాడు' అని కోల్‌కతా నైట్ రైడర్స్ స్పిన్నర్ అనుకుల్ రాయ్ వెల్లడించాడు.

# సినిమా



కృతి శెట్టి తాజా పోస్ట్ చాలా అందంగా ఉంది. ఆమె రితికా మీర్చందాని డిజైన్ చేసిన బంగారు రంగు దుస్తులు ధరించి ఉంది. యూత్ ఐకాన్ అవార్డుతో తనను సత్కరించినందుకు గలాట్టకు ఆమె కృతజ్ఞతలు తెలిపింది.

## వారిని చూస్తే జాలేస్తోంది



నాగిని పాత్రలో నటించి యమ క్రేజ్ తెచ్చుకున్న బ్యూటీ మౌనీ రాయ్. తొలుత టీవీ సీరియల్స్ చేసినప్పటికీ.. ప్రస్తుతం సినిమాలు చేస్తూ గుర్తింపు తెచ్చుకుంటోంది. రణ్ బీర్ కపూర్, ఆలియా చేసిన బ్రహ్మాస్త్ర మూవీలో విలన్ పాత్రలో అదరగొట్టింది. ఆమె చేసిన లేటెస్ట్ మూవీ 'ది భూత్ని'. మే 1న థియేటర్లలో రిలీజ్ కానుంది. సిద్ధాంత్ సచ్‌దేవ్ తెరకెక్కించి ఈ చిత్రంలో సంజయ్ దత్, పాలక్ తివారీ, సన్నీ సింగ్, నవనీత్ మాలిక్ కీలక పాత్రలు పోషించారు. ఈ చిత్ర ప్రమోషన్లలో బిజీగా ఉన్న మౌనీ.. ఇటీవల న్యూ లుక్ లో కనిపించారు. అయితే, ఆమె కాస్మెటిక్ సర్జరీ చేయించుకున్నారని, కొత్త హెయిర్ స్టైల్ తో దానిని దాచిపెట్టారని నెటిజన్లు ఆరోపిస్తూ కొన్ని ఏఐ వీడియోలను కూడా క్రియేట్ చేసి షేర్ చేశారు. అయితే తన లుక్స్‌పై వచ్చిన ట్రోల్స్‌పై తాజాగా మౌనీ ఓ ఇంటర్వ్యూలో స్పందించింది. ఆన్‌లైన్‌లో నెగిటివ్‌ను ప్రచారం చేసే వ్యక్తుల పట్ల తనకు జాలిగా ఉందని పేర్కొంది. హీరోయిన్స్‌ను అందరూ సులభంగా జడ్జ్ చేస్తారంటూ అసహనం వ్యక్తంచేసింది. 'నేను సోషల్ మీడియాను వాడిన తొలినాళ్లలో నెగెటివ్ కామెంట్స్ చేసేవారి ప్రొఫైల్ ఓపెన్ చేసి వారి గురించి తెలుసుకొని బ్లాక్ చేసేదాన్ని. ఇప్పుడు ఇలాంటి వారిని చూస్తే జాలి వేస్తోంది. నా లుక్‌పై వచ్చిన ఎన్నో ఏఐ వీడియోలు చూశాను. అవి చాలా భయంకరంగా ఉన్నాయి. నా ముఖాన్ని వేరొకరి శరీరానికి అతికించారు. ఆ వీడియోలు చూడడానికి కూడా చాలా అసహ్యంగా ఉన్నాయి. ఇలాంటివి క్రియేట్ చేయడం వల్ల వారికి ఎలాంటి ఆనందం వస్తుందో నాకు ఇప్పటికీ అర్థం కాదు. ట్రోల్స్‌చేసే వారి లక్ష్యం ఏంటో వారికి కూడా తెలియదు. వారి లైక్‌ల కోసం సెలబ్రిటీలపై చెత్త సమాచారమంతా రాస్తారు. వారికి సరైన బుద్ధిని ఇవ్వాలని భగవంతుడిని ప్రార్థిస్తాను' అంటూ పేర్కొంది.

## రిస్క్ అవసరమే



'సినిమా బండి' ఫేమ్ ప్రవీణ్ కండ్రేగుల తెరకెక్కిస్తున్న మూవీ 'శుభం'. హర్షిత్ రెడ్డి, గవిరెడ్డి శ్రీనివాస్, చరణ్ పేరి, శ్రియ కొంతం, శ్రావణి లక్ష్మి తదితరులు ప్రధాన పాత్రలో నటిస్తున్నారు. ఈ సినిమా ద్వారా హీరోయిన్ సమంత నిర్మాతగానూ తొలి అడుగు వేసేందుకు సిద్ధమైన విషయం తెలిసిందే. తన సొంత నిర్మాణ సంస్థ ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్ పతాకంపై నిర్మించిన ఈచిత్రం మే 9న రిలీజ్‌కానుంది. ఈ సందర్భంగా సామ్ మీడియాతో మాట్లాడుతూ 'రిస్క్ తీసుకోకుండా అభివృద్ధిని ఆశించలేం. నాకు సవాళ్లను ఎదుర్కోవడం ఇష్టం.15 ఏండ్ల నా కెరీర్‌లో స్టోరీల గురించి తెలుసుకున్నాను. ఆ అనుభవంతోనే ప్రొడ్యూసర్‌గా మారాను. నాకు మంచి టీమ్ దొరికింది. సినిమాలో భాగమైనప్పుడు నటిగా కంటే నిర్మాతగా ఎక్కువ బాధ్యతలు ఉంటాయని అర్థమైంది. ఎన్నో విషయాలను పరిశీలించాలి. అయితే ఒకే రకమైన చిత్రాలకు పరిమితం కావాలని నేను అనుకోవడం లేదు. ఎన్నో స్టోరీలకు వినడానికి రెడీ ఉన్నాను. రొటీన్‌కు భిన్నమైన కథలను రూపొందిస్తా' అని పేర్కొంది.

## 'ఒసాకా' అవార్డ్స్ : ఉత్తమ నటుడు అజిత్.. ఉత్తమ నటి త్రిష

తమిళ చిత్ర పరిశ్రమ, జపాన్ సినీ పరిశ్రమ మధ్య వారధిగా నిలుస్తోంది 'ఒసాకా తమిళ్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్'. 2023 సినిమాలకు సంబంధించి.. ఆ వేడుక బుధవారం ఘనంగా జరిగింది. విజేతల వివరాలివీ.. ఉత్తమ చిత్రం 'మామన్నన్' (ఉదయనిధి స్టాలిన్ హీరో). ఉత్తమ నటుడిగా అజిత్ (తునివు) , ఉత్తమ నటిగా త్రిష (లియో) , ఉత్తమ దర్శకుడిగా వెట్రిమారన్ (విడుదలై పార్ట్ 1), ఉత్తమ సంగీత దర్శకుడిగా ఏఆర్ రెహమాన్ (మామన్నన్, పొన్నియిన్ సెల్వన్ 2) నిలిచారు. విజయ్ హీరోగా తెరకెక్కిన 'లియో' అత్యధికంగా 6 విభాగాల్లో అవార్డులు దక్కించుకోవడం విశేషం.



## శర్వా-38 టైటిల్ ఫిక్స్

టాలీవుడ్ యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో శర్వానంద్, దర్శకుడు సంపత్ నంది కాంబోలో ఓ సినిమా ((శర్వా 38) రాబోతున్న విషయం తెలిసిందే. 1960ల చివర్లో ఉత్తర తెలంగాణ, మహారాష్ట్ర సరిహద్దుల్లో జరిగిన కథ ఆధారంగా ఈ చిత్రాన్ని రూపుదిద్దుతున్నారు. మరపురాని అనుభూతిని కలిగించే పీరియడ్ యాక్షన్ డ్రామాగా ఈ మూవీ రాబోతుందని మేకర్స్ ఇప్పటికే ప్రకటించారు. అయితే తాజాగా ఈ మూవీ టైటిల్ గ్లింప్స్‌ను అనౌన్స్ చేసింది చిత్రబృందం. ఈచిత్రానికి 'భోగి' అనే టైటిల్‌ను ఫిక్స్ చేసింది. ఈ సందర్భంగా ఫస్ట్ స్పార్క్ అంటూ ఓ వీడియోను పంచుకుంది. దీన్ని షేర్ చేసిన సంపత్ నంది 'ప్రతి రక్తపు చుక్కకు ఒక కారణం ఉంటుంది. ప్రతి పండగకు ఓ ప్రయోజనం ఉంటుంది' అని పేర్కొన్నారు. ఈ చిత్రంలో శర్వానంద్ సరసన అనుపమ పరమేశ్వరన్, డింపుల్ హయాతి నటించనున్నారు. దీని షూటింగ్ కూడా ప్రారంభమైందని మూవీ టీమ్ వెల్లడించింది. శ్రీ సత్య సాయి ఆర్ట్స్ నిర్మాణం వహిస్తున్న ఈమూవీకి భీమ్స్ సిసిరోలియో మ్యూజిక్‌అందిస్తున్నాడు.



## హీరో అజిత్‌కు గాయం



కోలీవుడ్ స్టార్ హీరో అజిత్ కుమార్ చెన్నైలోని ఓ ఆస్పత్రిలో అడ్మిట్‌అయ్యారు. కాలికి స్వల్ప గాయమైందని, ప్రమాదమేమీ లేదని డాక్టర్లు వెల్లడించినట్టు నటుడి టీమ్ తెలిపింది. సాయంత్రం డిశ్చార్జ్ అయ్యే అవకాశాలున్నాయని పేర్కొంది. అజిత్ హెల్త్‌పై ఆందోళన వద్దని అభిమానులకు సూచించింది. పద్మభూషణ్ అవార్డు స్వీకరణ అనంతరం అజిత్ ఫ్యామిలీ ఢిల్లీ నుంచి చెన్నై ఎయిర్‌పోర్టుకు నిన్న రాత్రి చేరుకుంది. అయితే అభిమానుల అత్యుత్సాహం కారణంగా జరిగిన తోపులాటలో ఆయన కాలికి గాయమైంది. వెంటనే అజిత్‌ను చికిత్స నిమిత్తం చెన్నైలోని ఒక ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. కాగా.. అజిత్ కుమార్ ఇటీవలే గుడ్ బ్యాడ్ అగ్లీతో ప్రేక్షకుల ముందుకొచ్చారు. త్రిష హీరోయిన్‌గా నటించిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్ టాక్‌ను సొంతం చేసుకుంది. అధిక్ రవిచంద్రన్ దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమాను టాలీవుడ్ నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ నిర్మించింది. ఈ సినిమాలో సునీల్, అర్జున్ దాస్, సిమ్రాన్ కీలక పాత్రల్లో మెరిశారు.

Printed, Published by Mohammed Murthuza. Printed at Vivek Art Printers APHP SHOP NO.12, OSMANIA UNVERSITY ROAD,HYDERABAD.
PUBLISHED ROOM NO.10, Ground Flour, Budha Bhavan, M.G.Road, Secunderabad -03. Ali Publication, Hyderabad. www.samayam.net
Mobile No. 98660 19778, 89789 60131.